తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
07 మార్చి 2026
పేజీలు : 8
Follow :

# 100 రోజుల ప్రగతి ప్రణాళిక – మీ ఆరోగ్యానికి భరోసా

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నేటి నుండి స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు కలెక్టర్ శ్రీ కోయ హర్ష

**పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేటి నుండి జిల్లా ఆరోగ్య శాఖ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు ( గైనకాలజీ, పీడియాట్రీక్, ఆర్థోపెడిక్, ఆప్తల్మోలజి, జనరల్ మెడిసిన్ మరియు డెంటల్) మరియు రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ద్వారా పాఠశాల యందు స్పెషలిస్ట్ ఆరోగ్య సేవల కార్య క్రమం లు నిర్వహిస్తున్నాం అని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.6.03.2025 నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాఘవపూర్ నందు ఈ కార్యక్రమం ప్రారంబించ బడుతుంది అని అన్నారు. అదేవిధంగా తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, రంగంపల్లి యందు మరియు తెలంగాణ గురుకుల పాఠశాల, గర్రెపల్లి యందు విద్యార్థులకు స్పెషలిస్టు ఆరోగ్య సేవలు అందించే కార్యక్రమం ప్రారంబించ బడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంను ఆరోగ్య కేంద్రం లలో నిర్వహించినపుడు ఆ యా ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసు కోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించుటకు



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం డాక్టర్ లకు మరియు ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులకు సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు.

**స్పెషలిస్ట్ ఆరోగ్య శిబిరాల షెడ్యూల్ :**
మార్చ్ 6న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాఘవాపూర్, 7న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓదెల,7న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడ్డగుంటపల్లి, 9న పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్లురు, 9న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్నూర్, 10న పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జనగాం, 10న పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 5 ఇన్ఇంక్లిన్, 11న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు ,11న పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్మీపూర్, 12న పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దపల్లి, 12న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం ,13న పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం, 13న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరాంపూర్, 14న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంతర్గం, 16న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాసంతానగర్,17న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బేగంపేట్, 18న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎలిగేడు, 20న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గద్దలపల్లి,23న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి, 24న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూలపల్లి, 25న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కామాన్పుర్, 26న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొలనూర్,28న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూనారం,30న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడారం, 31న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముత్తారం.



## శివకళ్యాణంలో హిజ్రాల సందడి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 6 (జనంసాక్షి)**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణంలో హిజ్రాలు సందడి చేశారు.గురువారం వేములవాడకు చేరుకున్నా వారు స్వామి వారిని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి కళ్యాణం జరిగే సమయంలో శివ పార్వతులు, హిజ్రాలు, ఒకరిపై ఒకరు అక్షింతలు చల్లుకుంటూ సాక్షాత్తు శివున్ని పెళ్లాడినట్లుగా భావించి తాళిబొట్టును ధరించారు. జంగమ అర్చకుల వద్ద దారణ చేయించుకుని శివ కళ్యాణంలో పాల్గొన్న తర్వాత వారు ఏడాది పాటు రాజన్న ప్రచారంలో ఉంటామని తెలిపారు.వేములవాడలో జరిగే శ్రీరామనవమి రోజున సీతారాముల కళ్యాణంలో కూడా హంగామా చేస్తారు ప్రతి సంవత్సరం శివ కళ్యాణం నాడు సాక్షాత్తు శివున్నే పెళ్లి చేసుకున్నట్లు భావించుకోవడం తమకు వరంగా వస్తుందన్నారు. ఈసారి సైతం స్వామివారి కల్యాణంలో పాల్గొని శివుని పెళ్లాడి తన్మయత్వం పొందారు. పార్కింగ్ స్థలంలో కళ్యాణం ఏర్పాటు చేయడంతో స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించామని తెలిపారు.

## పొలాలు ఎండుతున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

**ముస్తాబాద్ మార్చి 06 (జనంసాక్షి)**
వ్యవసాయం మీద ఆధారపడి దాదాపు 30 ఎకరాల వ్యవసాయం చేసుకుంటున్న రైతులు జీవనం సాగిస్తున్న రైతులు నక్క వాగు పై ఆధారపడిన రైతులు మల్లన్న సాగర్ ప్రాజెక్టు ద్వారా నీరు వస్తదని ఆశతో పొలాలు వేసుకుంటే చేతికిచ్చే దశలోనే ఎండిపోతుంటే రైతులు ఏం చేయలేక కన్నీటి చుక్కలతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు లకవత్ పంతులు, లకవత్ ఆంజ నాయక్, లకత్ బీమా నాయక్, రామా దారి నాయక్, రామావ కిట్టు నాయక్, రైతులు అప్పులు చేసి వ్యవసాయానికి వెళితే తీరా బోరు బావులు ఎండిపోయి మల్లన్న సాగర్ మీరు వస్తాదేమో అని ఆశతో ఎదురుచూస్తున్న రైతులు, సిద్దిపేట జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కి వినతి పత్రం అందించిన సేవల్ తండా, తెర్లుమద్ది, గన్నె వారి పల్లె, సర్పంచులు, అధికారులకు విన్నవించడం జరిగింది

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**వేములవాడ (జనంసాక్షి):**
రంజాన్ మాసం సందర్భంగా వేములవాడ పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు,ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సమానత్వం, పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు..తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మైనార్టీ నాయ కులు, షబ్బీర్, రజాక్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు..

## మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీకి కార్యాచరణ : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### 99 రోజుల కార్యక్రమం పై రాఘవపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :**
జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాలో ఉన్న మహిళలందరికీ హెల్త్ ప్రొఫైల్ తయారు చేసే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 99



రోజుల కార్యక్రమం అమలు పై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావులి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ లో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి క్రింద ఉన్న లక్షా 20 వేల మహిళల హెల్త్ చెకప్ చేస్తూ వారికి డిజిటల్ హెల్త్ కార్డులు అందించేందుకు కార్యాచరణ సిద్దం చేస్తున్నామని అన్నారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు గ్రామం లో పారిశుధ్యం నిర్వహణ ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, ప్రభుత్వ కార్యాలయాలు చాలా రోజులుగా పెండింగ్ ఉన్న ఫైల్స్ చేసేందుకు కూడా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలు భాగస్వామ్యం ఐతే 99 రోజుల కార్యక్రమం విజయవంతం అవుతుందని, మన కార్యక్రమంగా భావించి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ మన ఆరోగ్యం బాగుంటే ఎలాగైనా బ్రతుకవచ్చని అన్నారు. దేశ వ్యాప్తంగా కల్తీ ఆహారపు వాడకం వల్ల క్యాన్సర్ వ్యాప్తి పెరుగుతుందన్నారు. నూనె వాడకం తగ్గించాలని లేకపోతే గుండెలో హోల్ పడే అవకాశం కూడా ఉంటుందని అన్నారు.మన సమస్య తీవ్రం అయ్యే వరకు వేచి చూడవద్దని, మొదటి దశలో కేన్సర్ గుర్తిస్తే మెరుగైన చికిత్స వల్ల త్వరగా మనం ఆరోగ్యవంతులం కావచ్చని అన్నారు. వైద్య క్యాంపు లో బీపి,షుగర్ గుర్తింపు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని , షుగర్ తో సర్వ రోగాలు వస్తాయని, దీనిని మంచి ఆహారపు అలవాట్లతో నియంత్రణలో పెట్టాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవపూర్ సర్పంచ్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## జీఎం లలిత్‌కుమార్‌కు వినతీపత్రం ఇచ్చిన కార్పొరేటర్



గోదావరిఖని, జనంసాక్షి :సింగరేణి ప్రభావిత గ్రామం జనగామ అభివృద్ధిపై యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని..స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని-రమేష్ ఆధ్వర్యంలో సింగరేణి సింగోఒణి ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్‌కు వినతీపత్రం అందించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్, గ్రామ నాయకులు మాట్లాడుతూ..సింగరేణి కంపెనీ కోసం జనగామ గ్రామ ప్రజలు భూములను త్యాగం చేశారని, నేడు అభివృద్ధి విషయంలో గ్రామం ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగ సమస్యతో యువత ఇబ్బందులు పడుతున్నారని, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించడం లేదని విమర్శించారు.జీఎం వినతీపత్రంపై సానుకూలంగా స్పందిస్తూ..త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కలవేన రవీందర్,జనగామ మహేందర్, ఆర్‌కే నేత, ఊదరి రవీందర్, గుండెబోయిన సదన్ కుమార్, అర్కూటీ రాజయ్య, డాక్టర్ గంజి చక్రపాణి, సిద్ద తిరుపతి, నీలి తిరుపతి, అరెల్ల రవితేజ, జనగామ సంతోష్ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక



గోదావరిఖని, జనంసాక్షి :ఈ నెల 6వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు 10 రోజుల పాటు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కార్యక్రమ ంలో భాగంగా శుక్రవారం కళాశాల ప్రాంగణంలో క్లీన్లినెస్‌తో మొదలైంది. ఇందులో భాగంగా కాలేజీ గార్డెన్‌లో పెరిగిన కలుపు మొక్కలను పీకి వేశారు.పేరుకుపోయిన చెత్తా చెదారం ఏరీ శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ఏ. సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కళాశాల విద్యా కమీషనర్ ఏ.శ్రీదేవసేన పిలుపు మేరకు కళాశాల ప్రాంగణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ప్రారంభించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాను అన్నారు.ప్రిన్సిపాల్ ఆచార్య జై కిషన్ ఓఝా సహకారంతో రానున్న 9రోజుల్లో ప్రభుత్వం వారు నిర్దేశించిన ఇతర కార్యక్రమాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు.ఇందుకోసం అత్యవసర ప్రణాళికను రూపొందించామన్నారు.వివిధ కమిటీల ఏర్పాటు చేసి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను, చీజజ క్యాడెట్స్‌ను, ఇతర విద్యార్థులను, అధ్యాపకు లను, అధ్యాపకేతర సిబ్బంది అందర్నీ సమిష్టిగా బాధ్యులను చేస్తూ అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎం.నరేష్, డాక్టర్ డి.కిరణ్మయి, మహిళా సాధికార విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శారద, అధ్యాపకులు డాక్టర్ జి.సుబ్బారావు, పి.శ్రీదేవి, జి.ప్రత్యూష, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులచే మోడల్ స్కూల్ సుదర్శన




**సిరిసిల్ల టౌన్ మార్చి 6 (జనం సాక్షి)** స్కూల్ ట్వినింగ్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రోజున మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్ లోని 4,5, వతరగతి చదువుతున్న (71మంది) విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలంలోని మండెపల్లిలో గల మోడల్ స్కూల్ సందర్శనకు తీసుకు వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ దూడం రజిని-శ్రీనివాస్ ప్రారంభించారు. సందర్శనలో భాగంగా విద్యార్థులు మోడల్ స్కూల్ లో ఉన్నటువంటి హౌస్ సిస్టం, స్కౌట్స్, మధ్యాహ్న భోజనం, స్పోర్ట్స్, , కెమిస్ట్రీ ఫిజిక్స్, బయాలజీ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, కిచెన్ గార్డెన్ మొదలగు అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నందిని, లావణ్య, వేద ప్రకాష్ జోషి, ఎస్, డి, సి,చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ అరుకాల లావణ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి..సంక్షేమం సమర్థవంతంగా అమలు

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి :**అభివృద్ధి, సంక్షేమం సమర్ధవంతంగా అమలు చేయడంలో భాగంగానే 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' మార్చి 6 నుండి జూన్ 12 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్నదని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు.రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ మహంకాళి స్వామితో కలిసి పచ్చ జెండా ఊపి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు, వార్డు అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బందితో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తికావడంతో పాటు సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతాయని అన్నారు.'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' షెడ్యూల్ ప్రకారం మార్చి 6 నుండి 15 వరకు తొలుతగా నిర్వహిస్తున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. నగరంలో సానిటేషన్ మెరుగు పర్చడంలో వార్డు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. వార్డు అధికారులు మెరుగ్గా పని చేస్తే ప్రజా ప్రతినిధులపై భారం తగ్గడంతో పాటు ప్రజలకు మేలు చేయాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు. మునిసిపాలిటీ సేవలు డివిజన్‌లో సమర్ధవంతంగా అందించడంలో వార్డు అధికారులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో సింగరేణి,ఎన్టిపిసి, ఆర్‌ఎఫ్‌సిఎల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు, స్వచ్చంద సంస్థలు, వలంటీర్లు, విద్యార్థినీ విధ్యార్థులను, ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేసి ఈ నగరాన్ని పరిశుభ్రతలో అద్భుత నగరంగా తీర్చదిద్దాలని అన్నారు.అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చడం తన భాద్యతని అన్నారు.మహిళా సాధికారతపై కూడా దృష్టి సారించాలని అన్నారు.సబ్సిడీ రుణాలు మంజూరు చేయించి ఆర్థికంగా మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా సహకారం అందించాలని అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' రామగుండం నగరంలో సమర్ధంగా అమలు చేయడానికి రోజువారీ షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు.షెడ్యూల్ ప్రకారం పరిసరాల పరిశుభ్రత,పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ చేపట్టడం జరుగుతుందని అన్నారు.సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా రోడ్లు, కూడళ్లు శుభ్రం చేయుట,మురుగునీటి కాలువల్లో పూడికతీత,స్వచ్ఛ వాహనాల మరమ్మత్తులు,కార్యాలయం శుభ్రత,గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ క్లియరెన్స్,ప్రజలల్లో ఈ కార్యక్రమం పట్ల అవగాహన పెంపొందించడానికి 2కె/5 కె రన్ తదితర కార్యక్రమాలను చేపట్టడడం జరుగుతుందని అన్నారు.ప్రతి కార్పొరేటర్ తమ డివిజన్‌లో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలలోనూ పాల్గొనాలని కోరారు.వార్డు అధికారులు కార్పొరేటర్‌లను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమ పురోగతిపై ప్రతి రోజూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు.కార్పొరేటర్ల సమన్వయంతో వార్డులో సమస్యలను గుర్తించి నివేదిక తయారు చేస్తే ఎంఎల్ఎ సహకారంతో నిధులు మంజూరు చేయించి సాధ్యమైనంత త్వరగా గుర్తించిన పనులు పూర్తి చేయిస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో మునిసిపాలిటీ నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొని మనసా, వాచా, కర్మణా తనవంతుగా మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది, మెప్మా ఆర్‌పిలతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,కార్పొరేటర్లు,నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ఇ గురువీర,ఎసిపి శ్రీహరి,టిపిఎస్ నవీన్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టిఎం మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# లాయర్ల రిలే నిరాహార దీక్షకు బీజేపీ సంఘీభావం

## సీఐ ఇంద్రసేనారెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారు

## బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ సంధ్యారాణి



**గోదావరిఖని, జనంసాక్షి :**పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది.సీఐ ఇంద్రసేనారెడ్డి న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి దాడికి ప్రయత్నించారని ఆరోపిస్తూ లాయర్లు ఈ దీక్ష కొనసాగిస్తున్నారు.ఈ దీక్షకు మద్దతుగా బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి సంఘీభావం తెలిపారు.పార్టీ శ్రేణులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి న్యాయవాదులకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఐ ఇంద్రసేనారెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొందరు రాజకీయ నాయకులు ఆయనకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల సమయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొన్నారని,కూల్చివేతల సమయంలో కూడా చాలా మంది ఆయన తీరుతో మానసిక ఒత్తిడికి గురయ్యారని అన్నారు.ఇందుకు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. తక్షణమే సీఐ ఇంద్రసేనారెడ్డిని విధుల నుంచి తప్పించాలని ఆమె బహిరంగంగా డిమాండ్ చేశారు.న్యాయవాదుల పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిడుగకృష్ణ, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

**కరీంనగర్ టౌన్ మార్చి 6 ( జనం సాక్షి )**సిపిఎం పార్టీ జిల్లా జి కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డిలోయర్ మానేరు డ్యాం లో చేపలు పట్టుకునేందుకు వెళ్లిన మత్స్యకారుడు పెసరు జంపయ్య ప్రమాదవశాత్తు తెప్ప బోల్తపడి మరణించడం బాధాకరమని ప్రభుత్వం ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, వెంటనే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దశాబ్ద కాలంగా చేపల వేటకు వెళ్ళిన మత్స్యకారులు ప్రమాద´వశాత్తు మరణిస్తున్నప్పటికీ ప్రభుత్వం అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. ప్రమాద´వశాత్తు మరణించిన మత్స్య కార్మికుల కుటుంబాలను ఆదుకోవడం కోసం నాటి ప్రభుత్వం జీవో నెంబర్ 6 విడుదల చేసిందని నేటికీ అమలు కాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ జీవోలే అమలు కాకుంటే సామాన్యులకు ఎలా న్యాయం జరుగుతుందన్నారు. మత్స్య శాఖ నిర్లక్ష్యం మూలంగా ప్రతి ఏటా ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు రోజుల వ్యవధిలోనే ఎల్ఎండి డ్యాంలో ప్రమాదవశాత్తు చేపల వేటకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతి చెందడం బాధాకరమనీ వారి కుటుంబాలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# శ్రామిక మహిళల ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం

### 8న అంతర్జాతీయ శ్రామిక మహిళల పోరాట దినం సందర్భంగా పిలుపు



గోదావరిఖని, జనంసాక్షి : మహిళలు మనుగడ,ఆత్మగౌరవం, సమాన వేతనం, సమాన ప్రాతినిధ్యం కొరకు సుదీర్ఘ పోరాటం జరిపి కొన్నింటిని అయినా సాధించుకొన్నారు. మానవ హక్కులే మహిళల హక్కులు అనే నినాదంతో నిరంతరం పోరాడుతూ మార్చ్ 8 ని అంతర్జాతీయ శ్రామిక మహిళా హక్కుల దినంగా జరుపుకుంటున్నారు. ప్రగతిశీల మహిళా సంఘం ఈ సంవత్సరం మార్చి '8' సందర్భంగా 'శ్రామిక మహిళల ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం అనే పిలుపులో భాగంగా గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నీరుగారుస్తూ ఉపాధిని ఒక హక్కుగా కాకుండా ఒక సంక్షేమ పథకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని మార్చి జివి జి రాంజీ పేరుతో,రాష్ట్రాలు 40 శాతం వాటా నిధులు కేటాయిస్తేనే పథకాన్ని అమలు జరిగేటట్టు మార్చడం, నిరుపేద గ్రామీణ శ్రామిక మహిళల పొట్ట కొట్టడమే. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గృహ కార్మికుల వేతనాల గురించి వ్యాఖ్యానిస్తూ నిరుద్యోగం అధికంగా ఉన్న మన దేశంలో జీతాలు పెంచాల్సిన అవసరం లేదని అనడం అసంఘటిత రంగ కార్మికుల రాజ్యాంగబద్ధ హక్కును అపహాస్యం చేయడమే అవుతుంది. మహిళలను మాటల్లో అందలమెక్కిస్తూ ప్రకటనలు గుప్పిస్తూనే, సేవారంగంలోని ఉద్యోగాలన్నీ కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ పరోక్ష దోపిడీకి తెరతీస్తున్నారు. కార్మిక చట్టాలను కుదించి పని గంటలను పెంచి, రాత్రి వేళల్లో పనిచేయాలని ఆంక్షలు పెడుతూ వారి హక్కులను కాలరాస్తున్నారు. అన్ని రంగాలలో మహిళాభివృద్ధిని ప్రోత్సహిస్తూ రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు మద్యం, మాదకద్రవ్యాలు, అశ్లీల ప్రసారాలను అడ్డుకోకుండా వ్యాపింప చేస్తూ వారి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా వేల సంఖ్యలో మహిళలు పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారు. ప్రజలను మత మౌఢ్యంలో,భక్తి పారవశ్యాలలో, ఉన్మాదంలో ముంచి వాస్తవ పరిస్థితుల నుండి, శాస్త్ర,విజ్ఞాన ఆలోచనల నుండి దూరం చేస్తున్నారు. ప్రగతిశీల మహిళా సంఘం వీటన్నిటిని ప్రతిఘటిస్తూ తమ హక్కుల కొరకు ఉద్యమించాలని మార్చి 8న జరిగే అంతం ర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని శ్రామిక మహిళలకు పిలుపునిస్తున్నది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు గోదావరిఖని పట్టణ నాయకురాలు ఆర్ నాగమ్మ, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఎం లక్ష్మి, పెండ్యాల లక్ష్మి, దుర్గమ్మ,డీ లక్ష్మి, కృష్ణవేణి, మధుర, లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ లను పిలిచి కనీస మర్యాదలు చేయని మున్సిపల్ కమిషనర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 6 (జనం సాక్షి)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉందని కౌన్సిలర్ లను పిలిచి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోగా కమిషనర్ ఒంటెద్దు పోకడ పోతున్నారని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు విమర్శించారు.మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు గెరిగంటి లక్ష్మీనారాయణ, మిర్జా హఫీజ్ బేగ్, మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ఒంటెద్దు పోకడ విచారకరం అని, కొత్త పాలకవర్గం ఎన్నికై 20 రోజులు కావస్తున్న ఇప్పటికీ మున్సిపల్ పాలక వర్గ సమావేశం పెట్టలేదని అన్నారు. కనీసం అధికారులతో పరిచయ కార్యక్రమం పెట్టలేదని, వార్డు కౌన్సిలర్ లు సమస్యల విషయమై ఎవరికి చెప్పాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కూడా ధూ ధూ మంత్రంగా కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు బిఆర్ఎస్ ఎప్పుడు ముందుంటుందని, సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు పిట్ల వేణుగోపాల్, గెరిగంటి స్వప్న, లోలం శ్రీనివాస్, ఏజాస్, మామిండ్ల లక్ష్మణ్, గోప్ బాలమణి నర్సింలు, ఫారిన్ కసురు మన్సూర్ వాకౌట్ చేసి నిరసన తెలియజేశారు.

# రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వెల కోట్లు కేటాయించాలి

### జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ డిమాండ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 6 (జనం సాక్షి)కల్లు గీత వృత్తి రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తున్నామని దీనికి జిల్లాలో గీత కార్మికులు తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగోని వెంకట్ గౌడ్ శుక్రవారం కామారెడ్డి లో జరిగిన జిల్లా కమిటీ సమావేశం లో పిలుపు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారని,డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదని. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో నైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని,ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు.ఇది పెంచక పోగా ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు. 850 మందికి 14 కోట్లు ఇవ్వాల్సి ఉంది.ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రికి మరియు అనేకసార్లు అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకుపోయాము. 2025 జూలై 14వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు చేశాము. 2025 నవంబర్ 28వ తేదీన వేలాది మంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించాం ఫిబ్రవరి 17 న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేయడం జరిగింది అనంతరం ప్రభుత్వం స్పందించి కేవలం 3 కోట్లు మాత్రమే విడుదల చేశారు ఇప్పటివరకు మిగతా 11 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా పూనుకుందని ఈ ధర్నా కు గీత గౌడ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి.కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచాలి.పెండింగ్ ఎక్స్గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలి.50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలి.నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పాలి. విద్య,ఉద్యోగం,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ,లిక్కర్ షాపుల్లో గౌడులకు 25శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి.ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నెలకొల్పాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి.కల్లు షాపులపై నార్కోటిక్స్ ఎక్సైజ్ దాడులను అరికట్టాలి.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా కార్యదర్శి రాజా గౌడ్, ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్,రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్‌లో స్వచ్ఛదనం పచ్చదనం



మంథని, ( జనంసాక్షి ) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా కమాన్‌పూర్ గ్రామపంచాయతీలో స్వచ్ఛదనం ?పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయ ప్రాంగణాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాల్లో గడ్డి చెక్కడం, ఊడవడం, చెత్త తొలగించడం వంటి శుభ్రత పనులు నిర్వహించారు. ఎంపీడీవో ప్రియాంక సందర్శించి నిర్వహణను పరిశీలించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం.డి. రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు మేరుగు కుమార్, బోగే లక్ష్మీ, గోడిసెల లింగస్వామి, తూటి రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్



కమ్మర్పల్లి మార్చ్ 06(జంకంసాక్షి) అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు.శుక్రవారం రోజున ఉప్లూర్ గ్రామంలోని మేడిపల్లి రాణి రాజేష్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు స్వంతింటి కల సాకారం అవుతుందని భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎనుగందుల శైలేందర్ డీసీసీ కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెడ్డబోయినా నరేందర్, ఉపసర్పంచ్ తక్కురి శేఖర్ వార్డ్ నెంబర్ రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మ రాజేంద్రప్రసా,విజయ్,నరేష్, ముఖిమ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రత్యేక సమావేశం



మంథని, ( జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తేదీ మార్చి 6 నుంచి మార్చి 15 వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై శుక్రవారం జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సదయ్య, వార్డు సభ్యులు సొప్పరి సంతోష్, ఉద్దమారి పద్మ, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, వివోఏలు, కారోబార్ బర్ల భూమయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి సెమినార్ కరపత్ర ఆవిష్కరణ



**కరీంనగర్ టౌన్ మార్చి-6 ( జనం సాక్షి )**స్థానిక ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), జంతుశాస్త్ర విభాగం అద్వర్యంలో మార్చ్ 30,31 తేదీలలో జాతీయ స్థాయి సెమినార్ " మల్టీ డిసిప్లినరీ సెమినార్ ఆన్ ఎకలాజికల్ రెస్టోరేషన్ : అసెసింగ్ ది ఇంపాక్ట్ అఫ్ క్లైమేట్ చేంజ్ అండ్ స్ట్రాటజీస్ ఫర్ వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్× "అనే అంశంపై నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించి కరపత్రాన్ని కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ ,టిజిసిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, సెమినార్ సమన్వయకర్త డాక్టర్ కిరణ్మయి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మరియు జీవవైవిద్య సంరక్షణ పైన జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం అభినందనీయమని, ఈ సెమినార్ ద్వారా పర్యావరణ రంగంలో పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలను మరియు విద్యార్థులను ఒకే వేదికపై తీసుకువచ్చి దానిపై అవగాహన కలిగేలా చేయడం జరుగుతుందని తెలుపుతూ ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన జంతు శాస్త్ర విభాగాన్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి రాజయ్య ,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి శ్రీనివాస్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి జంతుశాస్త్ర అధ్యాపకులు డి. రవీందర్ రావు,సమత,ప్రీతి మరియు చరణ్ పాల్గొన్నారు.

## సిద్దిపల్లె లో ఎస్బిఐ బ్యాంకు కస్టమర్ సర్వీస్ పాయింట్ ప్రారంభించిన మేనేజర్



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని శాలపల్లె పోచమ్మ గుడి సమీపాన (పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో ) శుక్రవారం ఎస్బిఐ బ్యాంకు కస్టమర్ సర్వీస్ పాయింట్ ను కమాన్ పూర్ బ్రాంచ్ మేనేజర్ నర్సింగ్ రాజు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఆదివరాహ మండల సమైక్య తరపున బిజినెస్ కరస్పాండెంట్ ఏజెంట్ బంగారు శిరీష ఈ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ.. ప్రజలకు సులభంగా బ్యాంకింగ్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ (అూఖ) ను ప్రారంభించినట్లు ఈ సందర్భంగా మేనేజర్ తెలిపారు. ఈ కేంద్రం ద్వారా నగదు జమ, నగదు ఉపసంహరణ, ఆధార్ ఆధారిత లావాదేవీలు, ఖాతా సేవలు, తదితర బ్యాంకింగ్ సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వ్యాపారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శివారెడ్డి, ఏపీఎం పద్మ, సిద్దిపల్లె గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, సీసీలు బిక్షపతి, మల్లేశం, ఎమ్మెస్ ఓబీ లు అధ్యక్షురాలు శిరీష, కార్యదర్శి పద్మ, కోశాధికారి రూప, బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణాలో కాషాయ జెండా ఎగరడం ఖాయం



**నిజామాబాద్ బ్యూరో, మార్చి 6;(జనంసాక్షి)**తెలంగాణలో భవిష్యత్ బీజేపీ దే అన్నారు ఎంపీ ఈటెల రాజేందర్.ఇక్కడి ప్రజలు కూడా ప్రధాని మోడీ పాలన కోరుకుంటున్నారని చెప్పారు.సీఎం రేవంత్‌కు కూడా కెసిఆర్ కు పట్టిన గతే పడుతుందని జోశ్యం చెప్పారు. నిజామావద్ లో పర్యటించిన ఈటెల ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసిబీజేపీ కార్పొరేటర్లు కౌన్సిలర్ల ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్నారు. రాజకీ యాల్లో హుందాతనం ఉండాలి కానీ విమర్శలకే పరిమితం కావద్దని అన్నారు.ప్రజా స్వామ్యంలో ప్రజలే బాస్ లని చెప్పారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో బీజేపీ మెజారిటీ సీట్లు సాధించిందనిఇదే ఉత్సాహంజెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కోనసాగాలని పిలువునిచ్చారు.ఈటెల రాజేందర్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన వారికి బాధ్యత పెరిగిందనిఓడిపోయిన వారు నిరుత్సాహ పడవద్దని ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు.పార్టీ కోసం పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.

## మాట తప్పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నెరవేరిన పేదవాడి ఇంటి కల

### నేడు చిన్న మల్లారెడ్డిలో గృహప్రవేశం

### హాజరుకానున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 6 (జనం సాక్షి)**నాడు కష్టాల్లో తోడుంటానని ఇచ్చిన మాట నేడు గృహప్రవేశమై మెరిసింది.
రాజకీయాల్లో నాయకులు ఇచ్చే హామీలు ఎన్నికల వరకే పరిమితమని భావించే రోజుల్లో, తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన నైతికతను చాటుకున్నారు.గత ఎన్నికలకు ముందు, అనగా 2023 మార్చి 18 న కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుని హోదాలో పాదయాత్ర చేపట్టారు. ఆ సమయంలో కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితులు తమ ఆవేదనను ఆయనకు వివరించారు.ఆ రోజే రేవంత్ రెడ్డి వారి కన్నీళ్లు తుడుస్తూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీకు ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.నెరవేరిన ఇంద్రమ్మ ఇంటి కల అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలనలో బిజీగా ఉన్నప్పటికీ, చిన్న మల్లారెడ్డి గ్రామంలో తాను ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి మర్చిపోలేదు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రత్యేక చొరవ తీసుకుని, బాధితులకు ఇంద్రమ్మ ఇల్లు సాంక్షన్ చేయించి, శరవేగంగా నిర్మాణం పూర్తయ్యేలా చూశారు.సొంతింటి కలను నిజం చేసుకున్న ఆ కుటుంబం, రేపు నేడు తమ నూతన గృహంలో అడుగుపెట్టబోతోంది. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై, లబ్ధిదారులకు ఇంటిని అప్పగించనున్నారు.చెప్పిన మాటను తు.చ తప్పకుండా పాటించి, పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా పాలన మార్క్.

## పదో తరగతి విద్యార్థులకు "గిఫ్ట్ ఏ స్మైల్"

### పరీక్ష సామాగ్రి అందజేత



**సిరిసిల్ల టౌన్ మార్చి 6 (జనం సాక్షి)** పదో తరగతి పరీక్షలు ఈనెల 14 నుంచి ప్రారంభం కానుండగా బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం నుండే గిఫ్ట్ ఏ స్మైల్ కానుకగా పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పరీక్ష సామాగ్రిని ప్రజాప్రతినిధులచే అందించారు. "గిఫ్ట్ ఏ స్మైల్" కింద ప్రతి ఏటా ఎమ్మెల్యే కేటీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. కాగా శుక్రవారం సిరిసిల్లలోని గీతా నగర్ జెడ్, పి, హెచ్, ఎస్ బాలికల పాఠశాలలోనూ, జెడ్పిహెచ్ఎస్ కుసుమ రామయ్య పాఠశాలలోనూ 10వ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు "గిఫ్ట్ ఏ స్మైల్' కింద పరీక్ష సామాగ్రిని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా, ఆత్మవిశ్వాసంతో నిర్భయంగా పరీక్షలు రాసి విజయం సాధించాలన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నెహ్రూ నగర్ పాఠశాలలో..

స్థానిక నెహ్రూ నగర్ జెడ్,పి,హెచ్,ఎస్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు 6వ వార్డు కౌన్సిలర్ దూడం రజని శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఎమ్మెల్యే కేటీఆర్ "గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు కానుకగా పరీక్ష సామాగ్రిని అందించడం జరిగిందన్నారు. విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించడం పట్ల కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తాటి వెంకన్న, పద్మ,, డాక్టర్ వెంకటేశం, బూట్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమ నిర్మాణాలు నిలిపివేసి విచారణ జరపాలని కోర్టు ఆదేశాలు



**రుద్రంగి మార్చి 6 (జనం సాక్షి)**రుద్రంగి గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి వాటి హద్దుల విషయంలో విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశించినట్లు పిటిషనర్ చెప్యాల గణేష్ తెలిపారు.శుక్రవారం పిటిషినర్ ఒమాజీ వార్డు సభ్యులు చెప్యాల గణేష్ విలేకరులతో మాట్లాడుతూ.రుద్రంగి గ్రామపంచా యతీకి సంబంధించిన స్థల వివాదం 2022 నుండి ఇప్పటి వరకు కొనసాగుతుందని,గ్రామ పంచా యతీకి సంబంధించిన స్థలం కబ్జాకు గురైందని అట్టి స్థలాన్ని కాపాడాలని అధికారులకు విన్నవించిన ప్పటికీ ఇప్పటివరకు అధికారులు ఎవ్వరు స్పందించకపోవడంతో హైకోర్టుకు వెళ్లడం జరిగింది. జిపి స్థలంలో చేపట్టిన నిర్మాణాలను తక్షణం నిలిపివేయాలని గతంలో హైకోర్టు ఆదేశాలు ఇవ్వగా అప్పుడు పనులను నిలిపివేసి మళ్ళీ రెండు సంవత్సరాల తర్వాత ప్రస్తుతం కోర్టుకు తప్పుడు పత్రాలు సమర్పించి తిరిగి నిర్మాణ పనులను ప్రారంభించారు. అట్టి విషయంలో తిరిగి హైకోర్టును ఆశ్రయించగా ప్రస్తుతం గ్రామపంచాయతీ స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణం నిలిపివేసి అట్టి వివాదంలో ఉన్న సర్వే నెంబర్లు 428/2/3/4 లోని 1-32 గుంటలు అలాగే దాని పక్కనే ఉన్న428/12 సర్వే నెంబర్ల లోని 12 గుంటల హద్దులను సర్వే చేసి విచారణ జరిపి సమగ్ర నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అట్టి ఉత్తర్వులను స్థానిక తహసీల్దార్ కు,ఎంపీడీవో,ఎంపీఓ, మరియు సంబంధిత అధికారులకు అందించామని,గౌరవ తెలంగాణ హై కోర్టు ఆదేశాలను ఎవ్వరు దిక్కరించిన కోర్టు దిక్కరణ కింద మళ్ళీ హైకోర్టు కి వెళు తామని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని అన్నారు.రుద్రంగి గ్రామ ప్రజలకు అనుకూలంగా తీర్పు ఇచ్చి గౌరవ హైకోర్టు కు గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు,కావున ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు, అన్ని కుల సంఘాల నాయకులు స్పందించి గ్రామానికి సంబంధించిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కట్కూరి శంకర్,గసికంటి అరుణ్, దయ్యాల ఉదయ్,ఎనగందుల సతీష్,ఉప్పులూటి గణేష్,తర్రే నరేందర్,ఒద్యారపు విజయ్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## పేదలకు అండగా ప్రజా పాలన ప్రభుత్వం



**చిగురుమామిడి మర్చి 6(జనంసాక్షి)**:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మండలంలోని 17గ్రామాల నుండి 47మందికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా,పేదలకు అండగా ప్రజా పాలన ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా అర్హులైన లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు.కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందాలంటే గతంలో సంవత్సరాలు పట్టేదని, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న తక్కువ రోజుల్లోనే లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు.ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయంగా గ్రామాల్లో మహిళలు కృషి చేయాలని కోరారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ కు వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీతహసిల్దార్ స్వరూప రాణి,ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్,గోగురు లక్ష్మి మురహరి రెడ్డి,కాటం సంపత్ రెడ్డి,కొంకట మౌనిక,జంగ శిరీషవెంకటరమణారెడ్డి,గుళ్ళ రజిత రాజు,అల్లెపు సంపత్, అలువాల శంకర్, సాంబారి భారతమ్మ కొమురయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ రెడ్డి,పూదరి వేణుగోపాల్ గౌడ్,ఇనుగాల కిష్టారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో వీడ్కోలు సంబరాలు



**జనం సాక్షి రాయికల్ :** రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థినీవిద్యార్థులందరూ పదవ తరగతి విద్యార్థులందరికీ వివిధ రకాలైన కనువిందు చేసే ఆటల పోటీలు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు తమతో ఉన్న మెమోరీస్ మరియు అనుభవాల గురించి ఒక్కొక్కరిగా మాట్లాడి చాలా ఎమోషన్ అయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ... శుక్రవారం రోజున మన పాఠశాలకు ఒక మధురమైన, అదే సమయంలో కొంచెం బాధాకరమైన రోజు. ఈ పాఠశాల ఆవరణలో ఎన్నో జ్ఞాపకాలను, అనుబంధాలను పెనవేసుకున్న మన విద్యార్థులు ఇక్కడి నుండి కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్నారు. నా ప్రియమైన విద్యార్థులారా,. మీరు అనుకున్న లక్ష్యాలను తప్పకుండా చేరుకుంటారని ఆశిస్తూ,మీరు ఎక్కడికి వెళ్ళినా, ఏం చేసినా మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఉన్నత భవిష్యత్తుకు నా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,అప్సర్ ,వెంకటేష్ ,రజిత, సంజన,మంజుల , స్రవంతి ,కవిత ,అనూష, నిహారిక తదితరులు పాల్గొన్నారు

# అల్లిపూర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం



**జనం సాక్షి రాయికల్ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం రోజున అల్లిపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్ అధ్యక్షతన గ్రామపంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసి, శ్రమదానం చేస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాలకవర్గం మరి యు సిబ్బంది తో ర్యాలీగా వెళ్లి హై స్కూల్ పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గౌతమి వెంకటేష్ మాట్లాడుతూ పథకాలు అర్హులకు చేరేలా చూడడం, మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జి సెక్రెటరీ శ్రీహరి,కారాబర్ రాజేందర్, గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు మెంబర్స్ మందుల రాధ, ఉరుమడ్ల దీపిక , అటకాపురం భవాని, అత్తినేని వనిత,అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్, మహిళా సంఘం సభ్యులు , ఆరోగ్య శాఖ సిబ్బంది,అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్ పంపిణీ

**గంభీరావుపేట మార్చి 06(జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఆదర్శ పాఠశాల లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థి విద్యార్థినీలకు పెన్నులు ప్యాడు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని పాఠశాల పేరు నిలబెట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు మాజీ ఏఎంసిచైర్మన్ హనుమంత రెడ్డి మాజీ డైరెక్టర్ రాజిరెడ్డి గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు వేణు వార్డ్ మెంబర్ స్వామివిద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు



# ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డుల సమగ్ర అభివృద్ధి

## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట మార్చి 6 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డులలో ఉన్న శానిటేషన్, ఎలెక్ట్రిషన్ వంటి సమస్యలను పరిష్కరించి పట్టణ అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ (దిలీప్)లు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్, కమిషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ, మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, సిబ్బందితో పట్టణ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొంటామని ప్రతిజ్ఞ నిర్వహించారు.అనంతరం చైర్మెన్ మొలుగు ప్రశాంత్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డులు రోజుకు మూడు వార్డుల చొప్పున 10రోజుల వ్యవధిలో 30 వార్డులలో ఉన్న శానిటేషన్, ఎలెక్ట్రిషన్ వంటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మార్చి 6 నుండి మార్చి 15వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వార్డుల్లో ఉన్న సమస్యలను ఒక ప్రణాళిక ప్రకారంగా చేసి పరిష్కరిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్,ఏఈ వికాస్, టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబివో అధికారులు,సిబ్బంది, మెప్మా అర్పిలు పలువురు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 6 (జనంసాక్షి)** వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో శుక్రవారం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి గ్రామ ప్రజలు నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారు మాట్లాడుతూ గ్రామస్తులు వచ్చి నేత్ర పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు.అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు తగిన కళ్లజోడును కూడా అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ యాజమాన్యానికి గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గన్నేరువరం లో ప్రారంభం



**గన్నేరువరం, మార్చి 6 (జనంసాక్షి):**ప్రభుత్వ సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకుగాను ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం గన్నేరువరం మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు 99 రోజుల కార్యక్రమ అమలుపై వారికి దిశనిర్దేశం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణలో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ సురేందర్, గ్రామ సర్పంచ్ రంగనవేని లచ్చి నర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి,కార్యదర్శి వెంకటరెడ్డి, ఈ.పంచాయతీ ఆపరేటర్ దేశరాజు శివ సాయి, కారోబార్ మాధవరావు, వార్డు మెంబర్లు బోయిని కుమార్, మచ్చ సాయి కృష్ణ,వేదెరే విజయేందర్,రంగనివేణి సతీష్,మాజీ వార్డు మెంబర్ టేకు అనిల్, నాయకులు పురుషోత్తం శ్రీనివాస్ గౌడ్, బొడ్డుశ్రీనివాస్, దుర్మట్ల కిట్టు,మహిళలుపాల్గొన్నారు.

# ప్రజా పాలన ,ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం

**గంభీరావుపేట మార్చి 06(జనం సాక్షి);**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6 తారీకు నుండి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో మారుతి రెడ్డి ఎంపీ ఓ సుధాకర్ హాజరై మండలంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి రెడ్డి తో పాటు ఎంపీఓ సుధాకర్ వైద్య , విద్య అధికారులు హౌసింగ్ ఏఈ,అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



# సిరిసిల్లలో 'ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ప్రారంభం

- తడి చెత్త, పొడి చెత్త, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ ఎం,డి,ఖదీర్ పాషా

**సిరిసిల్ల టౌన్ మార్చి 6 (జనంసాక్షి)**
సిరిసిల్లలోని విద్యానగర్ మూడవ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, మున్సిపల్ కమిషనర్ ఎండి ఖదీర్ పాష చేతుల మీదుగా ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి అధ్యక్షతన డ్రైనేజీల పూడికతీత, రోడ్లపై ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ 99 రోజులపాటు వార్డుల వారిగా ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం 6వ తేదీ నుండి ఆరోనెల 12వ తేదీ వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. రోడ్లపై చెత్తాచెదారం లేకుండా డ్రైనేజీల పూడికతీత ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని వివరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎం,డి, ఖదీర్ పాష తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై మునిసిపల్ పాలకవర్గం చేత పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు దార్నం లక్ష్మీనారాయణ, అరుణ, వేముల రవి బుర్ర నారాయణ గౌడ్ బి,ఆర్,ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మ్యానరవి, సాగాల హరిప్రసాద్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## అడవిసోమనపల్లి కి శ్రీపాదరావు పేరు పెట్టాలి

### కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

**మంథని, ( జనంసాక్షి) :**
ప్రజల మనిషి, ప్రజా నాయకుడు స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ దుదిల్ల శ్రీ పాదరావు పేరు తమ ఊరికి పెట్టాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు అడవి సోమనపల్లి గ్రామస్తులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. వరదలతో దిక్కు తోచని స్థితిలో ఉన్న మా ఊరికి గూడు నీడనిచ్చిన శ్రీపాదరావు పేరు మా ఊరికి పెట్టాలి అని మంథని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సేగ్గం రాజేష్ ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు, గ్రామ సర్పంచి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు సేగ్గం రాజేష్ మాట్లాడుతూ.. 1989- 90 ప్రాంతంలో మా ప్రాంతానికి వరదలు వచ్చినప్పుడు మా ప్రాంతం దిక్కుతో స్థితిలో ఉన్న సందర్భంలో స్వర్గీయ శ్రీపాద రావు మా గ్రామాన్ని ఆదుకొని ఇప్పుడు ఉన్న ప్రస్తుతం ఉన్న ప్రాంతానికి తరలించి 350 ఇండ్లు ఇప్పిచ్చి మా అందరికీ న్యాయం చేశారని, అలాంటి వారి పేరు మా ఊరికి ఉండడం మాకు సంతోషంగా ఉంటుందని తక్షణమే ప్రభుత్వం మా ఊరి పేరును శ్రీపాద రావు పల్లె గా మార్చి మా ఊరి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడవి సోమనపల్లి సర్పంచ్ గట్టు దామోదర్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, రాజు, జనార్ధన్, మహేష్, వినోద్, శివ ,కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కౌన్సిలర్లకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయని కమిషనర్: బిజెపి కౌన్సిలర్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 6 (జనంసాక్షి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉందని కౌన్సిలర్ లను పిలిచి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోగా కమిషనర్ ఒంటెద్దు పోకడ పోతున్నారని బీజేపీ కౌన్సిలర్ లు విమర్శించారు.మున్సిపల్ కార్యాలయంలో బీజేపీ కౌన్సిలర్ లు మోటారీ శ్రీకాంత్, ఆకుల సుజిత మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ఒంటెద్దు పోకడ విచారకరం అని, కొత్త పాలకవర్గం ఎన్నికై 20 రోజులు కావస్తున్న ఇప్పటికీ మున్సిపల్ పాలక వర్గ సమావేశం పెట్టలేదు అని అన్నారు. కనీసం అధికారులతో పరిచయ కార్యక్రమం పెట్టలేదని, వార్డు కౌన్సిలర్ లు సమస్యల విషయమై ఎవరికి చెప్పాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కూడా థూ థూ మంత్రంగా కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు బీజేపీ ఎప్పుడు ముందుంటుందని, సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం చేస్తుందని అన్నారు.కార్యక్రమాన్ని బీజేపీ కౌన్సిలర్ లు వాకౌట్ చేసి నిరసన తెలియజేశారు.

## వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి అంశంపై ప్రధానమంత్రి పోస్ట్ బడ్జెట్ వెబినార్ ప్రసంగం

### ఆబాది జమ్మికుంట రైతు వేదిక నుండి ప్రత్యక్ష ప్రసారం





**జమ్మికుంట,మార్చి 6 (జనంసాక్షి):**
వ్యవసాయం, గ్రామీణ అభివృధి అంశం పై ప్రధానమంత్రి పోస్ట్ బడ్జెట్ వెబినార్ ప్రసంగాన్ని శుక్రవారం రోజున ఆబాది జమ్మికుంట రైతువేదిక నుండి రైతులకు ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని నిర్వహించామని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు.అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా 5 వైవిధ్య అంశాల పై వెబినార్ లో కేంద్ర స్థాయి నిపుణులతో శిక్షణ ఇచ్చారన్నారు. 1 :- వ్యవసాయానికి డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు పైన అవగాహన,2:-కొబ్బరి పంట సాగు పై ప్రోత్సాహక పథకం,3:-జాతీయ జీడిపప్పు, కోకా పంట అభివృద్ధి కార్యక్రమం, 4:-భారతదేశంలో బాదం, వాల్‌నట్ ,పైన్ గింజల కోసం భవిష్యత్తు వ్యూహాలు, 5:-వ్యవసాయ అటవీ పెంపకం ద్వారా గంధపు చెక్క(ఎర్ర చందనం) అగర్వుడ్‌ను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ (దిలీప్), హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సునీత,మండల వ్యవసాయాధికారులు భూమి రెడ్డి, ఖాదర్ హుస్సేన్,గణేష్, సూర్యనారాయణ ,వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అడ్డ బోరు తండాలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**రుద్రంగి మార్చి 6 (జనంసాక్షి)**
రుద్రంగి మండలంలోని అడ్డబోర్ తండా గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ గుగులోత్ మంజుల రాజు, ఉపసర్పంచ్ గుగులోత్ రమేష్ మరియు వార్డు నెంబర్ల ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు మంజుల రాజు మాట్లాడుతూ... ఈ నిఘా వ్యవస్థ ద్వారా మన గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టడమే కాకుండా, ప్రతి ఒక్కరికీ భద్రతా భావాన్ని కల్పించడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేరపల్లి లో మంచి నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

**మంథని, ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో వేసవికాలంలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య ఆధ్వర్యంలో మూలకు పడిన 5 చేతిపంపులతో పాటు మంచినీటి వాటర్ ట్యాంక్ కు నీటి సరఫరా బోరు మోటర్ చెడిపోగా దాని స్థానంలో కొత్త మోటరు బిగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి శ్రీ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అందజేత

### ప్రతి సంవత్సరం 3 సార్లు రక్తదానం చేసి ఆదర్శం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 6 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో కృష్ణాజివాడి గ్రామానికి చెందిన తేజ కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అంకం బాలకిషన్ 14 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అంకం బాలకిషన్ వృత్తిరీత్యా ఆటో నడపడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం మూడుసార్లు రక్తదానం చేయడమే కాకుండా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో యువకుల చేత రక్తదానం చేయిస్తూ ఎంతో ఆదర్శంగా నిలవడం జరిగిందని,నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బులు ఉన్న సాటివారికి సహాయం చేయాలంటే ఎంతగానో ఆలోచించడం జరుగుతుందని అలాంటి వారికి ఎంతో స్ఫూర్తిగా నిలవడం జరిగిందని అన్నారు. రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.



## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

**కథలాపూర్, మార్చి 6(జనంసాక్షి)**
కథలాపూర్ మండలం లోని గత సంవత్సరం జనవరి నెలలో కథలాపూర్ మార్కెట్లో తన యొక్క రియల్ మీ ఫోన్ పోయినదని గూడూరు విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేయగా, ఈరోజు అట్టి సెల్ ఫోన్ రికవరీ కాగా, దానిని యజమాని అయిన గూడూరు విజయలక్ష్మి కథలాపూర్ గారికి అందజేసినట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలియజేసినారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ కథలాపూర్ మండల పరిధిలోని ఎవరిదైనా మొబైల్ పోగొట్టుకొన్న ఎడల సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేసిన లేదా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేసిన అట్టి సెల్ ఫోను తిరిగి అప్పగించబడును అని తెలియజేసారు.



# మార్చి 6 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ

○ ప్రతీ కార్యాలయంలో ఉన్న పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలి

○ 99 రోజుల కార్యాచరణ పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :**

మార్చి 6 నుంచి 15 వరకు గ్రామాలు, అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల కార్యాచరణ అమలు పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, ఇందులో భాగంగా ముందస్తుగా మార్చి 6 నుంచి 15 వరకు పారిశుధ్య నిర్వహణ,ఫైల్ క్లీయరెన్స్ అంశాల పై ప్రాధాన్యతతో కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని, పాత ఫర్నీచర్ తొలగించాలని, దీన్ని పై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని , ఉదయం డిఎల్ పిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శుల, మున్సిపల్ కమిషనర్ ఫీల్డ్ లెవల్ లో తనిఖీలు నిర్వహిస్తూ ఎక్కడా రోడ్డు పై చెత్త లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్,



మేయర్ వంటి ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. పబ్లిక్ ప్లేసెస్ పారిశుధ్యం పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పారిశుద్ధ్య డ్రైవ్ అనంతరం కూడా స్థానిక సంస్థల అధికారులు రెగ్యులర్ గా పారిశుధ్యం పై ఫోకస్ పెట్టాలని, ప్రతివారం గ్రామం, అర్బన్ ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పట్ల రిపోర్టు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ఒక శాఖకు సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. హెల్త్, సంక్షేమం, చైల్డ్ సేఫ్టీ, వ్యవసాయ, విద్యా, యువత స్పోర్ట్స్, మహిళా సంక్షేమం, పర్యావరణ వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు విజయవంతంగా చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక సమావేశాలకు నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో, ఏప్రిల్ 16న మండల స్థాయిలో, మే 2న నియోజకవర్గ స్థాయిలో, మే 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్ర స్థాయి సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేసే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు.ప్రతి శాఖ పరిధిలో చివరి దశలో ఉన్న పనులను పూర్తి చేసి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖకు సంబంధించి సోలార్ ప్యానెల్ ఏర్పాటు గురించి రైతులు, గృహ వినియోగదారులకు సంబంధించి విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రత్యేక అధికారులు వారంలో ఒక రోజైనా క్షేత్రస్థాయిలో పాఠశాలలు పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్రీవ్ ఆలివ్ కార్యక్రమ నిర్వహణకు

# సన్నద్ధం కావాలి

○ ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు నిర్వహణ

○ రోడ్డు భద్రతా ప్రమాణాల పై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :**

రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా అరీవ్– ఆలివ్ థీమ్ తో చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని,గత సంవత్సరంతో పోల్చితే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గాయని, ఇదే దిశగా అధికారులు మరింత మెరుగ్గా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా (అరివ్ అలివ్) పేరిట ప్రభుత్వం ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు నిర్ణయించిందని, మన పెద్దపల్లి జిల్లాలో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రహదారుల మీద ప్రమాదాలు జరిగితే 10 నిమిషాల వ్యవధిలో అంబులెన్స్ వచ్చే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ట్రాఫిక్ పోలీసులు ,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు

## ఆధార్ అప్ డేషన్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :**

ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేట్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివి ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలని, ఆధార్ కార్డు ఉన్న విద్యార్థులకు అవి అప్డేట్ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రోజులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పర్యటించి ఆధార్ కార్డు ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రతి పౌరుడు కి ఆధార్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధార్ లేకుండా ఎవరు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆధార్ కార్డు లేని వ్యక్తులను గుర్తించి వారికి నూతన ఆధార్ కార్డు జారీ చేయడంతో పాటు ఆధార్ కార్డు సవరణ, అప్ డేట్ కూడా ఎప్పటికప్పుడు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పదవ తరగతి విద్యార్థులకు కేటీఆర్ కానుక

**ముస్తాబాద్ మార్చి 6 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని 22 గ్రామాలలో 486 పదవ తరగతి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా కేటీఆర్ కానుకగా పెన్నులు అందించిన ఘనత కేటీఆర్ జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు 'గక్ట్ ఏ సమెల్ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పంపిన పరీక్షా సామాగరిని శుక్రవారం పంపిణీ చేశారు. ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నులను అందజేసిన బీఆర్ఎస్ నాయకులు. విద్యార్థులు కష్టపడి చదివి ప్రభుత్వ పాఠశాలలకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపల్లి సురేందర్రావు డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి సర్వర్ పాషా, శీలం స్వామి, శివకేశవ ఆలయ కమిటీ చైర్మన్ చేరయ్య, ఎండి నవాజ్, మాజీ సర్పంచ్ నల్ల నరసయ్య ,వెంకటేష్, కొండయ్య, ఎంఈఓ నిమ్మల రాజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , శ్రీలత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్, అగ్నివీర్ ఉద్యోగ అవకాశాలను

# సద్వినియోగం చేసుకోవాలి

○ కలెక్టర్ కోయ శ్రీ హర్ష

○ మార్చి 10 లోపు ఆసక్తి గల యువత దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు అవకాశాన్ని ఇండియన్ ఎయిర్ఫోర్స్ ,అగ్నివీర్ లో ఉద్యోగం ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారు రెండు రకాల నోటిఫికేషన్ విడుదల చేశారు అని మొదటిది ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా ఉన్న అభ్యర్థులకు ఈనెల 9వ తేదీన గుంటూరులో జరిగే అగ్ని వీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ 2026 నకు సంబంధిత, అవసరమైన పత్రాలు తీసుకువెళ్లి ర్యాలీలో నేరుగా పాల్గొనే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు.మరొక నోటిఫికేషన్ అగ్ని వీర్ వాయు నందు అవివాహిత అభ్యర్థులు 2027 రిక్రూట్మెంట్ కోసం 22 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు మాత్రమే సంబంధిత ఉద్యోగాల కోసం మార్చి 10 లోపల ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంట్ వెబ్సైట్ ద్వారా లాగ్ ఇన్ అయి ఈనెల 10వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రెండు నోటిఫికేషన్ కూడా ఇంటర్మీడియట్ విద్యార్హత అని ఇతర వివరాలకు అగ్నివీర్ వాయు వెబ్సైట్ లేదా ఈ కింది మాధ్యమాల ద్వారా సంప్రదించవచ్చు ఎచ్ టి టి పి ఎస్:/ఫ్రీ రిక్రూట్మెంట్/ఈ డి సి ఐ ఎల్కాం.ఇన్ లేదా (ఎచ్ టి టి పి ఎస్//అగ్నిపత్వయు సి డి ఎ సి ఇన్) క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పూర్తి సమాచారం పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.






# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవుదాం

## ○ మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్,మార్చి 06(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరం భాగస్వామ్యమై విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత పిలుపునిచ్చారు. శుక్రవారం ఈనెల 6 నుండి 15 వరకు మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలలో, వార్డు కౌన్సిలర్లతోపాటు ఎన్జీవోస్ మున్సిపల్ సిబ్బంది ప్రభుత్వ సిబ్బంది ఇతర స్వచ్ఛంద సేవ సంస్థలతోపాటు ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణం ముందు విద్యార్థిలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం 99 రోజుల, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అన్ని శాఖల ద్వారా వివిధ అభివృద్ధి,కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు,మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో గత కొంతకాలంగా అపరిష్కృతంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థలను విద్యార్థులను ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అంతేకాకుండా రోడ్ల ప్రక్కన గల జల వనరుల వద్దనున్న చెత్త వ్యర్థాల పిచ్చి మొక్కల ను తొలగించాలన్నారు.మున్సిపల్ కార్యాలయ ప్రాంగణ పరిశుభ్రత తో పాటు పనికిరాని సామాగ్రి ఫర్నిచర్ గుర్తించాలని, దోమల నివారణకు పాగింగ్ కార్యకలాపాలు చేపట్టాలని, మహిళ ఉద్యోగులతో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మహిళా కార్మికులకు ఘన సన్మానం చేయాలన్నారు. ఫంక్షనల్ కంపోస్ట్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఇంటింటికి చెత్త సేకరణలో లోపాలను గుర్తించి తడి పొడి చెత్త సేకరణను నిర్ధారించాలన్నారు. ప్రజా పాలన దిమాస్తో 5కే రన్ నిర్వహించాలని, ఇలా అనేక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కౌన్సిలర్లు గాజుల రాజమల్లు,ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్, తొర్రికొండ ప్రభాకర్, చింతల రాజు, సిద్ధ తిరుపతి, కందునూరి సమత కుమార్ ,గరిగే శోభారాణి శ్రీనివాస్, గా దాసు మంజుల రవీందర్ ,వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, అమిరీశెట్టి శ్రావణి రాకేష్,శంకరమ్మ, ఈర్ల స్వరూప శేఖర్ తోపాటు మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, ఎస్ హెచ్ జి మహిళా సంఘాలు మెప్మా సి బ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులతో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.

## లక్ష్మీనరసింహస్వామి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

### ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అరుకొంతం గోపాల్ రెడ్డి



**గన్నేరువరం, మార్చి 06 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని చొక్కారావుపల్లె గ్రామ శివారులో గ్రామస్తులు, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా లక్ష్మీ నరసింహ స్వామి, వెంకటేశ్వర స్వామి, శివాలయ ఆలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అరుకొంతం గోపాల్ రెడ్డి హాజరయ్యారు. శ్రీ మైలారం మల్లికార్జున స్వామి ప్రధాన అర్చకులు నాగసాయి శర్మ, గన్నేరువరం వేద పండితులు మణి శంకర్ శర్మ, వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పురాతన లక్ష్మీనరసింహ స్వామి ఆలయం శిథిలావస్థకు చేరగా నూతన ఆలయ నిర్మించడానికి గ్రామస్థులు రెడ్డి సంఘం ముందుకు రాగా వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు ముస్కు కరుణాకర్ రెడ్డి, చిట్కూరి అనంతరెడ్డి, గ్రామస్తులు నంది రెడ్డి చంద్ర రెడ్డి,అరుకొంతంనరసింహ రెడ్డి, సాగర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గుండ్రెడ్డి మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ ప్రీమియర్ లీగ్ ( ఐపీఎల్ ) ప్రారంభం

**జనం సాక్షి రాయికల్ :** రాయికల్ మండలం అ అల్లీపూర్ గ్రామంలో వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్లీపూర్ ప్రీమియర్ లీగ్ ( ఐపీఎల్ ) సీజన్ 5 ని టాస్ వేసి ప్రారంభిస్తున్న సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, ఇట్టి కార్యక్రమం లో మజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ యాదవనేని రాజలింగం,మజీ వార్డు సభ్యులు ముజాజ్, పోతు శీను మరియు గ్రామ నాయకులు, వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# దుమాల, అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర గ్రామం నుండి మరిమడ్లకు బస్సు ప్రారంభం




**ఎల్లారెడ్డిపేట, మార్చి 06, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, అక్కపల్లి, బుగ్గరాజేశ్వర తండా గ్రామాల మీదుగా మరిమడ్ల వరకు సిరిసిల్ల టిజిఎస్ ఆర్టీసి బస్సును శుక్రవారం నాయకులు, గ్రామస్తులు కలిసి ప్రారంభించారు. ప్రతిరోజు సిరిసిల్ల ఆర్టీసి డిపో నుండి ఉదయం 6 గంటలకు బయలు దేరి మరిమడ్లకు ఉదయం 8 గంటలకు చేరుకుంటుందని అక్కడి నుండి మళ్లీ తిరుగు ప్రయాణం అవుతుందని నాయకులు తెలిపారు. సిరిసిల్ల పాత బస్టాండ్‌కు సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు చేరుకుంటుందని మళ్లీ 4 గంటల 30 నిమిషాలకు బయలుదేరి దుమాల, అక్కపల్లి, బుగ్గరాజేశ్వరా తండా మీదుగా మరిమడ్లకు చేరుకుంటుందని సిరిసిల్ల డిపో ఎస్టీఐ వర్ణా నాయక్ తెలిపారు. మా గ్రామానికి బస్సు రావడం చాలా సంతోషంగా ఉందని బస్సు రావడానికి కృషి చేసిన రోడ్డు రవాణా శాఖ, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డికి సిరిసిల్ల ఆర్టీసి డిపో మేనేజర్‌కు అధికారులకు ఆయా గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్సుకు కొబ్బరి ఆకులతో, రంగు రంగు పూలతో అలంకరించి, టెంకాయలు కొట్టి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీర తిరుపతి నాయక్, సోమారపు శరవింద్, మాదాసు స్రవంతి బాబు, ఉప సర్పంచ్‌లు గుర్రం విశాల్, మందాటి బాబు యాదవ్, నాయకులు జంగా అంజిరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోగురి ప్రదీప్ రెడ్డి, భూమి రెడ్డి, మందాటి దేవేందర్ యాదవ్, మొగుళ్ళ మధు యాదవ్, కర్రోళ్ల రాజు, మొగుళ్ళ గోపాల్, బట్టు రాజు, నిమ్మల చందు, రామిండ్ల బాబు, గుర్రపు సాయి, కోరుకుంట్ల దావీద్, దండు లక్ష్మీనారాయణ, జంపల్లి నరేష్‌లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సీఎల్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్‌గా సంజీవ్ గులాటి



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ (ఆర్ఎఫ్‌సీఎల్) చీఫ్ ఎగ్జి క్యూటీవ్ ఆఫీసర్ (సీఈఓ)గా సంజీవ్ గులాటి బాధ్యతలు చేపట్టారు. ఎన్ఎఫ్ఎల్‌లో 35 సంవత్సరాల పాటు విశిష్టమైన సేవలందించారు. గులాటి మెకానికా ఇంజనీరింగ్‌లో నైపుణ్యాన్ని.. ఎరువుల ప్లాంట్ నిర్వహణ..ప్రాజెక్ట్ నిర్వహణలో విస్తృత అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఆయన నాయకత్వం కార్యాచరణ నైపుణ్యం.. ఆవిష్కరణల పట్ల ఆర్ఎఫ్‌సీఎల్ మరింత బలోపేతం కానుంది.

## షానగర్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**రామడుగు(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుండి చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలు, పది అంశాలపై నిర్వహిస్తున్న కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గునుకొండ శైలజఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో స్టోర్ రూమ్ క్లీన్ చేయడం జరిగింది .గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మట్టి కుప్పలను జెసిబి లో తొలగించడం జరిగింది. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ప్రజలందరూ భాగ్యసభలు కావాలని గ్రామం పచ్చదనంతో క్లీన్ గా ఉండడానికి బాధ్యత వ్యవహరించాలన్నారు .ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిరుత అంజయ్య,పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, మాజీ సర్పంచ్ అశోక్ కుమార్, వార్డు సభ్యులు పర్లపల్లి సురేష్, పర్లపల్లి శంకర్, తిరుపతి సెండ్ల , కొత్త అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్ కర్ణ, చిరుత వేణు, చిరుత శ్రీను, కరోబర్ రమేష్,ఇఫ్త్ర అశోక్, ఇఫ్త్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**వేములవాడ (జనంసాక్షి):** మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వేములవాడ మున్సిపాలిటీ 23 వ వార్డులో కౌన్సిలర్ బోనాల సాగరిక – శివ అధ్వర్యంలో వార్డును శుభ్రపరచారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బోనాల సాగరిక వార్డు సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం, మున్సిపల్ శాఖ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని, వార్డు అభివృద్ధి కి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జ్యోతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఆర్.పి. లు ,వార్డు ప్రజలు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన ట్రస్ట్‌కు రూ.2 లక్షల విరాళం



**వేములవాడ, మార్చి 6 (జనంసాక్షి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన ట్రస్ట్‌కు హైదరాబాద్ కోకాపేట్‌కు చెందిన బొమ్మ వేణి రాజేశ్వర రెడ్డి సౌజన్య దంపతులు రూ. 2 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాదానికి రూ. 1,82,000 మరియు శాశ్వత అభిషేకానికి రూ. 18,000 రూపాయలను సమర్పించారు. ఈ మొత్తాన్ని ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకి అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాత కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం చేయించి, అర్చకుల చేత ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

## ○ యువనాయకుడు అల్లిపూర్ గ్రామ సర్పంచ్ కోదాటి సాయి కిరణ్

**సుల్తానాబాద్,మార్చి 06(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట హైస్కూల్లో యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా అల్లిపూర్ గ్రామ సర్పంచ్ కోదాటి సాయికిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ఇప్పుడున్న రోజులలో ప్రవేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి ఉన్నత భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుల్తానాబాద్ మండలం లో నిరుపేదలకి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంల గానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు దాతల సహకారంతో, సొంత డబ్బులతో పరీక్ష ప్యాడ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం సుల్తానాబాద్ లోని. ఎం జె బి ఎస్,గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాల, మండలంలోని నారాయణపూర్ హై స్కూల్ ,రేగడి మద్దికుంట హై స్కూల్ ,కనుకుల హై స్కూల్ ,తొగర్రాయి హై స్కూల్ లలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్,శ్రీ ఆంజనేయ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆరె సతీష్,దాడి తిరుపతి ఫౌండేషన్ సభ్యులు దేవసాని సన్నీ,గంగిశెట్టి ఆంజనేయులు, రమేష్, ప్రధానో పాధ్యాయులు దూడం సురేష్,శ్రీగిరి తిరుపతి, స్వప్న, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## నూతన మున్సిపల్ పాలక వర్గాన్ని సన్మానించిన అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్,మార్చి 06(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలక వర్గాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత కౌన్సిలర్లు గాజుల రాజమల్లు బాకం సాయికిరణ్, ఉట్ల వర ప్రదీప్, తొర్రి కొండ ప్రభాకర్, చింతల రాజు, కందునూరి సమత, గరిగే శోభారాణి, గాదాసు మంజుల,ఈర్ల స్వరూప, శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి పెద్ద తిరుపతి వే గోళం పద్మ, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లను శుక్రవారం ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ పరామర్శ



**సుల్తానాబాద్,మార్చి 06 (జనంసాక్షి) :** గత కొంతకాలంగా మున్సిపల్ సిబ్బంది శ్రావణ్ తండ్రి అనారోగ్యం తో బాధపడుతూ ఇంటి వద్దే చికిత్స పొందుతూ ఉన్న విషయం తెలుసుకొని, శుక్రవారం పెద్దపల్లి లోని వారి స్వగృహంలో శ్రావణ్ నాన్న ఆరోగ్య పరిస్థితిని చూసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. శ్రావణ్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత ఉన్నారు.



## ప్రజలతో ప్రతిజ్ఞ చేయించిన కార్పొరేటర్

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం కార్పొరేషన్‌లో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా శుక్రవారం నుంచి జూన్ 26వ తేదీ వరకు ప్రతి డివిజన్‌లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్, పెండింగ్ పైళ్ల క్లియరెన్స్ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జనగామ 6వ డివిజన్‌లో మొదటి రోజు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని–రమేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ సంతోష్, డివిజన్ బిల్ కలెక్టర్ రవి, ఆర్‌కే నేత, గ్రామ ప్రజలు కలవేణి రవీందర్, జనగామ మహేందర్, ఆర్‌కే నేత ఊదరి రవీందర్, సిద్ద తిరుపతి, మహిళలు పాల్గొన్నారు.

## మేయర్ స్వామిని సన్మానించిన తుమ్మల

**గోదావరిఖని, జనంసాక్షి :** నూతనంగా భాద్యతలు స్వీకరించిన రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కు సంబందించి ఉమ్మడి కరీం నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులతో కరీం నగర్ లో శుక్రవారం ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ తో పాటు మేయర్ మహంకాళి స్వామి మంత్రిని కలిసారు. మేయర్ ఆశీస్సులు కోరగా మంత్రి అభినందనలు తెలుపుతూ రామగుండం నగర అభివృద్దికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు . మేయర్ మహంకాళి స్వామి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీం నగర్ జిల్లాలోని వివిధ నియోజక వర్గాల శాసన సభ్యులు విజయ రమణా రావు , ఆది శ్రీనివాస్ , పాడి కౌశిక్ రెడ్డి , గంగుల కమలాకర్ తదితరులు ఉన్నారు.





# ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

## ○ ఎంపీడీవో దివ్యదర్శనరావు

**సుల్తానాబాద్,మార్చి 06(జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సుద్దాల గ్రామపంచాయతీలో సర్పంచ్ ఒజ్జ సంపత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీలగిరి దివ్య దర్శన్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్య దర్శన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను ప్రజా ప్రతినిధులను తప్పకుండా భాగస్వామ్యం చేయాలని తెలిపారన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి, 15,వరకు చేపట్టవలసిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం పై ఒక ప్రణాళిక తయారు చేసి, దానిని ఒకటి బంతిగా అమలు చేయవలసిందిగా సూచించారు. గ్రామంలో పేరుకుపోయిన ఘన వ్యర్థ పదార్థాలను తొలగించాలని గురువు కాలువలో అడ్డంగా ఉన్న వ్యర్థాలను తొలగించాలని అన్ని ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ వేయాలని ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేయాలని,ప్లాస్టిక్ పూర్తిగా నిరోధించాలని ఇంటి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా తీసుకొని సెగ్రిగే షన్ షెడ్ కు తరలించి తడి పొడి చెత్తలు వేరు చేయగా మిగిలిన వ్యర్థాలను డంపింగ్ యార్డులో మాత్రమే వేయాలని తెలిపారు. పది రోజులలో గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఏర్పడి విజువల్ క్లీన్ జిపిగా మారాలని కోరారు. ఈ కార్యక్రమములో సుద్దాల పంచాయతీ కార్యదర్శి సాగర్,ఉప సర్పంచ్ వెంకటేశ్వర్,వార్డు సభ్యులు ,గ్రామస్తులు, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాకం సాయి కిరణ్‌కు ఘన సన్మానం

### భారీ మెజార్టీతో గెలిచిన సాయిని అభినందించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్,మార్చి 06(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిచిన భాకం సాయికిరణ్ను శుక్రవారం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేయాలని సూచించారు.



## జీడీకే.11వ గని అధికారిణికి నారి శ్రమశక్తి అవార్డు




**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్‌జీ–1 పరిధి జీడీకే.11వ గనిలో విధులు నిర్వహిస్తూ విశేష కృషి చేసిన అధికారిణి అల్లం నవ్యశ్రీరి నారి శ్రమ శక్తి అవార్డు ప్రదానోత్సవాన్ని కోలకత్తాలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిచే నారి శ్రమశక్తి అవార్డు అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆర్‌జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్ అల్లం నవ్య శ్రీకి అభినందనలు తెలిపారు. నవ్యశ్రీ గ్రాడ్యుయేట్ మైనింగ్ ఇంజనీర్ (ఈ3) పదవిలో ఉంటూ అంచెలంచెలుగా ఎదిగి మైన్స్ మేనేజర్ సర్టిఫికేట్ కలిగి రెస్క్యూ శిక్షణ కూడా పొందారన్నారు. అవసరమైనప్పుడల్లా ఉత్పత్తి షిఫ్ట్ కోసం కంటిన్యూస్ మైనర్ విభాగం మొదటి షిఫ్ట్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరించడం గని స్ట్రాటా కంట్రోల్ ఆఫీసర్‌కు విశ్వసనీయంగా వ్యవహరించడం,ప్యానెల్ సాధారణ షిఫ్ట్ పనిలో ప్యానెల్ ఇన్‌చార్జ్, నిరంతర మైనర్ విభాగానికి సహాయం చేయడం,జనరల్ షిఫ్ట్ సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు,ఇతర ఉద్యో గులతో సహా సుమారు 200 మంది వ్యక్తులు నిర్వహించారు. షిఫ్ట్ ఆపరేషన్లలో, ప్రతి షిఫ్ట్‌లో దాదాపు 300టన్స్ ఉత్పత్తిలో సుమారు 40 మంది వ్యక్తుల ప్రత్యక్ష పర్యవేక్షణ,భూగర్భంలో పని చేయడం, పురుషులతో పాటు యంత్రాలు, భద్రత, స్ట్రాటా పర్యవేక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత,గ్యాస్ డిటెక్షన్ మొదలైన వాటిని జాగ్రత్తగా చూసు కోవడం. వార్షిక రక్షణ పక్షోత్సవాలలో చురుకుగా పాల్గొన్నారు. సీపీఆర్ అండ్ ప్రథమ చికిత్సలో శిక్షణ పొందిన మహిళ ఉద్యోగిని కావడం గర్వకారణమన్నారు. మహిళా ఉద్యోగు లందరూ సురక్షితంగా పనిచేసేలా పర్యవేక్షించడం. పోష్‌పై అంతర్గత ఫిర్యాదు కమిటీ సభ్యురాలు అన్ని, ఉద్యోగులలో పోష్ చట్టం గురించి అవగాహన కల్పించడం,2019 నుండి 2024 వరకు భూగర్భ బొగ్గు గనులలో వివిధ స్థాయిలలో 5 సంవత్సరాల మునుపటిపని అనుభవం, గెయిన్‌వెల్ కమోసేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థలో పని చేసిన అనుభవం దృష్టిలో పెట్టుకొని వారిని వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని వారి శ్రమకు తగిన నారి శ్రమ శక్తి అవార్డు గ్రహితా ఎంపిక చేసినందుకు జియం అభినందనలు తెలిపారు.

# గుండె నొప్పితో మహిళ మృతి

**పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :**



పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట (గొల్లపల్లి ) గ్రామానికి చెందిన కొండ కనకమ్మ (68) గురువారం గుండె నొప్పితో మరణించింది. మంగళవారం కడుపులో నొప్పి ఉందని కుమారుడు శ్రీనివాస్ కు తెలుపగా వెంటనే కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో అడ్మిట్ చేశారు. వైద్యులు పరీక్షించి కడుపులో జీర్ణకోశ పేగులు చెడిపోయాయని ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆపరేషన్ చేసిన తరువాత బాగానే ఉన్నప్పటికీ అకస్మాత్తుగా గుండె లో నొప్పిరాగా సిబ్బంది (సి పి ఆర్) చేసినప్పటికీ ఫలితం లేకపోయింది.ఒకసారి తల్లి గుండె ఆగిపోవడంతో కుమారుడు శ్రీనివాస్ , కోడలు స్వరూప, మనుమలు రఘు,వినయ్, కూతుర్లు, తీవ్ర దుఃఖంతో దిగ్భ్రాంతికి లోనయ్యారు.మరియు విషయం తెలుసుకున్న బంధువులు తండోపతండాలుగా వెళ్లి కనకమ్మ చివరి చూపు చూసి, పలువురు కంటతడి పెట్టారు.గొల్లపల్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు.

## కరీంనగర్ మేయర్ ను కలిసిన మోహన్ పటేల్

**పెద్దపల్లి,మార్చి 06 (జనంసాక్షి) :**



కరీంనగర్ మేయర్ గా నియామకం అయిన కొలగని శ్రీనివాస్ ను శుక్రవారం ధర్మారం మండల కేంద్రానికి చెందిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి శెట్టి మోహన్ పటేల్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కరీంనగర్ ను పట్టణాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయి లో అభివృద్ధి చేయాలని, కరీంనగర్ ను అందమైన పట్టణంగా తీర్చి దిద్దాలని మేయర్ ను కోరారు.

## అదనపు కలెక్టర్ కుటుంబ వేడుకలో జిల్లా ప్రముఖుల సందడి

**వివాహ వేడుకకు హాజరైన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ప్రతినిధులు**

**పెద్దపల్లి, మార్చి 06(జనంసాక్షి) :**



గతంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేసి,జిల్లా ప్రజల మన్ననలు పొంది,ప్రస్తుతం గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మంతెన లక్ష్మీనారాయణ-శ్రీదేవి దంపతుల ప్రథమ పుత్రుడు చిరంజీవి అభినవ్-డాక్టర్ ప్రణవిల వివాహ మహోత్సవం గురువారం హైదరాబాద్‌లోని ఎస్.పి.ఆర్ శ్రీరస్తు కన్వెన్షన్‌లో అత్యంత వైభవంగా జరిగింది.ఈ వేడుకకు పెద్దపల్లి జిల్లా నుండి ప్రజా ప్రతినిధులు,వివిధ కుల సంఘాల నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ముఖ్యంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ప్రతినిధులు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సంఘం జిల్లా అధ్యక్షులు భీమోజు సురేందర్ చారి,రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు,అఖిల భారత మహాసభ రాష్ట్ర నాయకులు కౌలే జగన్నాథం,బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి,జిల్లా యూత్ అధ్యక్షులు గర్రెపల్లి క్రాంతి కుమార్, అనంతోజు బ్రహ్మాచారి,మాతృ సంఘం రాష్ట్ర నాయకులు లాల్కోట వెంకటాచారి, మదన్ మోహన్,మారోజు సుదర్శన్ చారి,వడకాపురం మురళి తదితరులు వధూవరులను ఆశీర్వదించి పుష్పగుచ్ఛాలను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ పెద్దపల్లిలో అదనపు కలెక్టర్ గా పనిచేసిన కాలంలో సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేవారని కొనియాడారు. ముఖ్యంగా విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ,వృత్తినిపుణుల పట్ల ఆయనకు ఉన్న గౌరవం మరువలేనివని గుర్తు చేసుకున్నారు.అధికారిక బాధ్యతలే కాకుండా, సామాజిక వర్గాలతో ఆయన కొనసాగించిన ఆత్మీయ అనుబంధం కారణంగానే తామంతా ఈ వేడుకకు హాజరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత కలెక్టర్లు ముద్దసాని పురుషోత్తం రెడ్డి,సంకిడి ప్రభాకర్ రెడ్డిలతో పాటు వివిధ హోదాలో ఉన్న ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు లక్ష్మీనారాయణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వివాహ వేదిక వద్ద కోలాహలం నెలకొంది.



# త్వరలో వీ-హబ్ ప్రారంభం

**రంగంపల్లి లోని వీ-హబ్ ను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :**

రంగంపల్లిలో నూతనంగా నిర్మించిన వీ-హబ్ కేంద్రం ను త్వరలో ప్రారంభించ నున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ కేంద్రం ను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వీ-హబ్ కేంద్రం నూతన భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని, వీ-హబ్ నిర్వహణకు అవసరమైన ఫర్నీచర్ కూడా వచ్చిందని అన్నారు. వీ-హబ్ కేంద్రం ద్వారా జిల్లాలోని వివిధ మహిళలకు వ్యాపార రంగంలో అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. వీ-హబ్ కేంద్రం ను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,మార్చి 06(జనంసాక్షి) :**



మున్సిపల్ పరిధిలోని యాదవ నగర్ కు చెందిన దాసరి రాజయ్య కుమారుడు విజయ్ కుమార్ వివాహం స్థానిక ఎస్వీఆర్ గార్డెన్ లో జరగగా శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# గ్రామ సభ నిర్వహణ

**ఎలిగేడు,మార్చి 06 (జనంసాక్షి) :**

శుక్రవారము రోజున ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యములో గ్రామ సభ నిర్వహించారు .జరిగిన గ్రామ సభలో గ్రామ పాలకులు పలు తీర్మానాలు,సి సి రోడ్లు ,డ్రైనేజీ ,లైటింగ్స్ ,శానిటైజర్ ,గ్రంథాలయం పునరుద్ధరణ ,ఓపెన్ జిమ్ మంచినీటి పైప్ లైన్స్ ,హ్యాండ్ పంప్స్ రిపేరింగ్ పలు అంశాలను గ్రామ సభలో తీర్మానం చేసారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ ప్రవీణ్ తో ఉపసర్పంచ్ ముంజ నరేష్ ,గ్రామ కార్యదర్శి అంజలి ,వార్డు సభ్యులు ,అంగన్వాడీ టీచర్లు ,ఆశా వర్కర్ లు ,సంబంధిత అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్స ఏడవ రోజు పరీక్ష ప్రశాంతం

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డి .కల్పన**

**పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :**



జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఏడవ రోజు గురువారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఏడవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ ఐబి / జంతు శాస్త్రం/ చరిత్ర భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4306) మంది హాజరు కావాల్సి ఉండగా, (4176)మంది హాజరు కాగా,(130) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఏడవ రోజు 96శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందించాలి

**◆ విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,మార్చి 06(జనంసాక్షి) :



కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందాలనే ఉద్దేశంతో జిల్లాలో ఉపాధ్యాయులు చేపట్టిన చర్యల వల్ల మంచి పురోగతి సాధించామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ మరిన్ని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల తనిఖీ నిమిత్తం విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ ప్రకారం ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పాఠశాలల తనిఖీలను ప్రతి అధికారి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల తనిఖీ నాణ్యతతో ఉండాలని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి పాఠశాల పర్యటన సంబంధించి రిపోర్టు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా కృషి చేయాలని, పిల్లలు ప్రస్తుత విద్యా ప్రమాణాల స్థితిగతులను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. విద్యా ప్రమాణాలు సరిగ్గా లేకున్నా అంతా బాగుందని చూపేట్టేందుకు తప్పుడు వివరాలు ఇవ్వవద్దని అన్నారు.బట్టి పద్ధతులలో కాకుండా పిల్లలకు విషయ పరిజ్ఞానం అందేలా పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలని అన్నారు. గణితం ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండాలే ప్రతిరోజు గంట సమయం స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థులపై సైతం శ్రద్ధ వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానం సరిగ్గా అందేలా చూడాలని అన్నారు . పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్దతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు నూతనంగా అందించిన కంప్యూటర్లను వినియోగించాలని, ఉన్నత తరగతి విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పాత సామాన్లు, స్టోరేజ్ వస్తువులను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ మండల విద్యా ధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు మహర్దశ

◆ మంత్రి శ్రీధర్ బాబు కృషితో మారుతున్న మంథని రూపురేఖలు

◆ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ. 6.83 కోట్ల నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ( జనంసాక్షి) :**
మంథని నియోజకవర్గం - పెద్దపల్లి జిల్లాలోని 5 మండలాల్లోని గ్రామాలలో ఎంజిఎన్ఆం ఇజిఎస్ క్రింద సీసీ రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులకు గాను 6 కోట్ల 83 లక్షల నిధులను మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. మంథని మండలం :- 298 లక్షలు..1) అడవిసోమన్ పల్లి - 10 లక్షలు, 2) ఆరెంద - 10 లక్షలు, 3) బెస్తపల్లి - 5 లక్షలు, 4) భట్టుపల్లి - 10 లక్షలు, 5) బిట్టుపల్లి - 5 లక్షలు, 6) చిల్లపల్లి - 5 లక్షలు, 7) చిన్నఓదెల - 10 లక్షలు, 8) దుబ్బపల్లి - 10 లక్షలు, 9) ఎక్లాస్ పూర్ ? 10 లక్షలు, 10) గద్దలపల్లి ? 10 లక్షలు, 11) గోపాల్ పూర్ ? 10 లక్షలు, 12) గుమ్నూర్ (లక్ష్మీపూర్) ? 10 లక్షలు, 13) గుంజపడుగు ? 15 లక్షలు, 14) కాకర్లపల్లి ? 5 లక్షలు, 15) కన్నాల (వేంపాడు) ? 10 లక్షలు, 16) ఖానాపూర్ ? 10 లక్షలు, 17) ఖాన్సాయిపేట ? 15 లక్షలు, 18) లక్కేపూర్ ? 10 లక్షలు, 19) మైదుపల్లి ? 10 లక్షలు, 20) మల్లేపల్లి ? 10 లక్షలు, 21) నాగారం ? 10 లక్షలు, 22) నగరంపల్లి ? 8 లక్షలు, 23) నాగేపల్లి (స్వర్ణపల్లి) ? 10 లక్షలు, 24) పోతారం ? 15 లక్షలు, 25) పుట్టపాక ? 10 లక్షలు, 26) సిరిపురం ? 10 లక్షలు, 27) సూరయ్యపల్లి ? 15 లక్షలు, 28) తోటగోపయ్యపల్లి ? 10 లక్షలు, 29) ఉప్పట్ల ? 10 లక్షలు, 30) వెంకటాపూర్ ? 10 లక్షలు, ముత్తారం మండలం :- 110 లక్షలు..1) అడవిశ్రీరాంపూర్ ? 10 లక్షలు, 2) ధర్యాపూర్ - 10 లక్షలు, 3) హరిపురం - 10 లక్షలు, 4) ఇప్పలపల్లి - 10 లక్షలు, 5) జిల్లెల్లపల్లి - 5 లక్షలు, 6) కేశనపల్లి - 10 లక్షలు, 7) ఖమ్మంపల్లి (రంగయ్యపల్లి) ? 10 లక్షలు, 8) మచ్చుపేట - 10 లక్షలు, 9) మైదంబండ - 10 లక్షలు, 10) ముత్తారం - 5 లక్షలు, 11) పారుపల్లి ? 5 లక్షలు, 12) పోతారం - 5 లక్షలు, 13) సీతంపేట - 10 లక్షలు, రామగిరి మండలం : 140 లక్షలు.. 1) ఆదివారంపేట - 10 లక్షలు, 2) బేగంపేట - 2 లక్షలు, 3) బుధవారంపేట - 10 లక్షలు, 4) చందనాపూర్ - 10 లక్షలు, 5) జల్లారం (సింగరెడ్డిపల్లి) - 10 లక్షలు, 6) కల్వచెర్ల - 5 లక్షలు, 7) లద్నాపూర్ - 10 లక్షలు, 8) లొంకకేసారం - 7 లక్షలు, 9) ముస్త్యాల - 2 లక్షలు, 10) నాగేపల్లి - 4 లక్షలు, 11) నవాబ్ పేట - 10 లక్షలు, 12) పన్నూర్ - 15 లక్షలు, 13) రాజాపూర్ - 10 లక్షలు, 14) రత్నాపూర్ - 5 లక్షలు,15) సుందిళ్ళ - 30 లక్షలు కమాన్ పూర్ మండలం : 85 లక్షలు, 1) గొల్లపల్లి - 10 లక్షలు, 2) గుండారం - 10 లక్షలు, 3) జూలపల్లి - 5 లక్షలు, 4) కమాన్ పూర్ - 10 లక్షలు, 5) నాగారం - 10 లక్షలు, 6) పెంచికల్ పేట - 5 లక్షలు, 7) పేరపల్లి - 10 లక్షలు, 8) రొంపికుంట - 20 లక్షలు, 9) సిద్దిపల్లి - 5 లక్షలు, పాలకుర్తి మండలం :- 50 లక్షలు..1)బామ్లానాయక్ తండా ? 20 లక్షలు, 2) జీడి నగర్ - 10 లక్షలు, 3) కన్నాల - 10 లక్షలు, 4) రాణాపూర్ - 10 లక్షల నిధులు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించిన వాటిలో ఉన్నాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 6 కోట్ల 83 లక్షల నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి 5 మండల్లాలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు, పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి శిలా విగ్రహ ప్రతిష్ఠ

**గంభీరావుపేట మార్చి 06(జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కేజీ టు పీజీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి శిలా విగ్రహ ప్రతిష్ఠ మరియు నేత్రావిష్కరణ మహోత్సవం శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించబడింది. 1976?77 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ సరస్వతి దేవికి పూజలు నిర్వహించి, అనంతరం శిలా విగ్రహానికి ప్రతిష్ఠ మరియు నేత్రావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ విద్యాభ్యాసానికి పునాది వేసిన పాఠశాలకు కృతజ్ఞతాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణను అలవరచుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐపీఎస్ కు ఎంపికైన సింగరేణి కార్మికుని కూతురు సృజన



**రామగిరి జనంసాక్షి:**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన గూడెల్లి రాజేశం- రాణి, సింగరేణి కార్మికుని కూతురు గుడెల్లి సృజన 2025 ఆగస్టులో జరిగిన యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ ( సి ఎస్ ఈ) 2025 ఫలితాల రాత పరీక్షలో అర్హత సాధించి 2026 ఫిబ్రవరి 27న నిర్వహించిన పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూలు) ఫలితాలలో 958 మంది యోగ్యత పొంది నియామకానికి ఎంపిక అయిన జాబితాలో 55వ ర్యాంకు సాధించింది. గతంలో గ్రూప్ వన్ లో 55 మార్కులతో 35 ర్యాంకు సాధించి డీఎస్పీగా నియామకమై ప్రస్తుతం తెలంగాణ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందుతున్నారు.




## ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

**హుజురాబాద్ డివిజన్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కన్నెబోయిన తిరుపతి**

**జమ్మికుంట, మార్చి 6 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో ఈ నెల ఎనిమిదవ తేదీ ఆదివారము రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజరాబాద్, జమ్మికుంట ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాన్సర్ హెల్త్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఐ ఎం ఏ అధ్యక్షులు డాక్టర్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు గర్భాశయ ముఖ ద్వారం వద్ద సమస్యలు ఉన్న బ్రెస్ట్ క్యాన్సర్ కు సంబంధించిన లక్షణాలు ఉన్నా కానీ ఈ మెగా క్యాన్సర్ వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఉచిత హిమ గులోబింగ్ టెస్ట్ తో పాటు ఈసీజీ లాంటి పరీక్షలు వాటితో పాటు మరి కొన్ని పరీక్షలను మహిళా దినోత్సవం సందర్భంగా ఉచితంగా చేస్తున్నా మని,ఈ అవకాశాన్ని మండల కేంద్రంలోని మహిళలందరూ సద్విని యోగం చేసుకొని క్యాంపులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.






## కంటి ఆస్పత్రిని సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిగా మార్చితే ప్రయోజనం

**రెటినా మాడ్యూలర్ ఆపరేషన్ థియేటర్ ప్రారంభోత్సవంలో**

**సిహెచ్ శైలజ కరీంనగర్**

**కరీంనగర్ టౌన్ మార్చి 6 (జనంసాక్షి)**
రేకుర్తిలోని మాడేకర్ చారిటేబుల్ ఐ ఆస్పత్రిని ప్రభుత్వం సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిగా మార్చితే ఎంతో ప్రయోజనం ఉంటుందని మార్గదర్శి చిట్ ఫండ్ ఎండి సిహెచ్ శైలజ అన్నారు. రేకుర్తిలోని కంటి ఆస్పత్రిలో రెటినా మాడ్యూలర్ ఆపరేషన్ థియె టర్ను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ ఇది ఒకరితో సాధ్యం కాదని సమిష్టి కృషి వల్లే ట్రస్ట్ ఖ్యాతి గడించిందని అన్నారు. 8లక్షల మందికి ఈ ఆస్పత్రిలో చికిత్స చేయడం అభినందనీయమన్నారు. స్వర్గీయ మాడేకర్ సామాజిక సేవలో ప్రావీణ్యంసాధించారని ఆయన పేరుతో ఇంతటి గొప్ప ఆస్పత్రి ఏర్పాటు చేయడం, ? ఎదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం గొప్ప విషయమన్నారు. అధునాతన పరిజ్ఞానంతో కూడిన వైద్య సేవలు ఈ ఆస్పత్రిలో ఉండడం వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలు దీన్ని వినియోగించుకుంటున్నారని, ఇలాంటి సేవల వల్లే ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వ హించిన ఆస్పత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఇక్కడి ఆస్పత్రిలో రెటినా మాడ్యూలర్ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా సామాన్య ప్రజలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా శైలజను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కొల అన్నారెడ్డి, ప్రకాష్ ..

## యువకుడు అదృశ్యం



**తాండ్రయాల యువకుని పై మిస్సింగ్ కేసు నమోదు**

**కథలాపూర్, మార్చి 6(జనంసాక్షి)**
కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామానికి చెందిన కాసారపు హర్తిక్, 22 సం,,లు, అను వ్యక్తి వారం రోజుల క్రితం తన తండ్రి అయిన కాసారపు రాజేశం ఇంట్లో ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటున్నావు ఏదైనా పని చూసుకో అని మందలించినందుకు ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయినాడు అని తన తండ్రి అయిన కాసారపు రాజేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలిపినారు.

## పిల్లలకు నాణ్యమైన పౌష్టికహారం అందించాలి

**బిసర్పంచ్ మల్లు గారి పద్మ**

**గంభీరావుపేట మార్చి 06(జనంసాక్షి);**
అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ సూచించారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని నాలుగు అంగన్ వాడి సెంటర్లను పర్యవేక్షించారు. అంగన్ వాడి కేంద్రాలలోని వంటగదిలను పరిశీలించారు. సర్పంచ్ పద్మ మాట్లాడుతూ.. అంగన్ వాడి కేంద్రాలను గర్భిణీలు బాలింతలు పిల్లలు పౌష్టికాహారం అందించాలని తెలిపారు అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే కోడిగుడ్లు బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని, టీచర్లు సమయపాలన పాటించాలని,సెంటర్లలో ఎమన్నా సమస్యలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, శ్రావణి, రాధ, శోభారాణి ఆయాలు ఉన్నారు.

### కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 66 డివిజన్లను అభివృద్ధి చేసే దిశగా

# మా పాలకవర్గం పని చేస్తుంది

### కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్






**కరీంనగర్ బ్యూరో, మార్చి 06 (జనంసాక్షి) :**
కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 66 డివిజన్లను అభివృద్ధి చేసే దిశగా మా పాలకవర్గం పని చేస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ లోని 1వ , 2వ డివిజన్ పరిదిలోని చంద్రపూర్ కాలనిలో శుక్రవారం రోజు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, గంథాలయ చైర్మన్ సత్తు మల్లేషం తో కలిసి ప్రారంభం చేశారు. ప్రభుత్వ నిర్ధేశం మేరకు నగరపాలక సంస్థ ద్వారా రూపొందించిన ప్రణాళిక ప్రకారం పారిశుధ్యం, అభివృద్ధి పనులను ప్రారంభం చేశారు. 99 రోజుల కార్యక్రమంలో బాగంగా 1వ , 2వ డివిజన్ల లో పరిసరాలను, ఖాళీ స్థలాలను శుభ్రం చేయడంతో పాటు, వివిధ రకాల వ్యర్థాలను తొలగించడం, డివిజన్లలోని డ్రైనేజీలలో సిల్టును తొలగించే పనులు చేపట్టారు. అనంతరం కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మేయర్ కొలగాని శ్రీనివాస్ 1వ ,2వ డివిజన్లలో 10 లక్షల నిధులతో డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రూపొందించిన షెడ్యూల్డ్ ప్రకారం మొదటి పది రోజుల పాటు 66 డివిజన్ల వారిగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ సంధర్బంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు, పాలకవర్గ సభ్యుల సహకారం తో విజయ వంతం చేస్తామన్నారు. కరీంనగర్ నగరంలోని 66 డివిజన్ల లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి కరీంనగర్ ను సుంధర నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కేంద్రం ప్రభుత్వం నుండి, రాష్ట్ర ప్రభుత్వ పెద్దల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వాల నుండి పెద్ద నిధులు తెచ్చి విలీన గ్రామాల డివిజన్లతో సహా అన్ని డివిజన్ల ను సమాంతరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. వేసవి కాలంలో సమ్మర్ ఆక్షన్ ప్లాన్ తో ప్రజలకు త్రాగు నీరు అందిస్తామని తెలిపారు. అమృత్ 2.0 పథకం ద్వారా 147 కోట్లతో విలీన గ్రామాల డివిజన్ల లో పైపులైన్ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని అవసరమైన చోట రిజర్వాయర్లు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో పనులను వేగవంతం గా పూర్తి చేసి విలీన గ్రామాల డివిజన్ల ప్రజలకు త్రాగు నీరు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో డివిజన్ల వారిగా పారిశుధ్య పనులు, ప్రజా అవసరాల దృష్ట్యా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా డివిజన్ల పరిసరాలను, ఖాళీ స్థలాలను శుభ్రం చేయడంతొ పాటు, డ్రైనేజీ లలో సిల్టు తొలగించడం, శిధిలావస్థలో ఉన్న డ్రైనేజీ లను మరమ్మతులు చేయడం, అవసరమైన చోట కొత్త డ్రైనేజీ, రోడ్లు నిర్మాణం చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి డివిజన్ల లో వీది దీపాల నిర్వహణ సమక్రంగా చేపట్టి, లైట్లు రీ ప్లేస్మెంట్ తో పాటు అవసరమైన చోట కొత్త లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు.
కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆక్షన్ ప్లాన్ తయారు చేసి నగరపాలక సంస్థ లోని అన్ని డివిజన్ల ను పరిశుభ్రం చేస్తూ.. ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలు ఏమున్నా పది రోజుల్లో పరిష్కరించాలనే సంకల్పంతో ముందుకు పోతున్నామని తెలిపారు. అదనంగా డివిజన్ కు 50 మంది కార్మికులను నియమించుకొని ప్రతి రోజు 5 డివిజన్ల చొప్పున పారిశుధ్య పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. పరిసర ప్రాంతాలతో పాటు ఖాళీ స్థలాలు, డ్రైనేజీ లను శుభ్రం చేస్తామన్నారు. డ్రైనేజీలు లేని చోట నిర్మాణం చేయడం, శిథిలమైన డ్రైనేజీ లను మరమ్మతులు చేస్తామన్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఓ పెన్ జిమ్ములను మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్త ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేస్తామన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ను ప్రజల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు.
గ్రంథాల చైర్మన్ సత్తు మల్లేషం మాట్లాడుతూ... ప్రజల సమస్యలను శాశ్వత పరిష్కారం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రారంభించారని తెలిపారు. ఇందులో బాగంగా నగరంలోని అన్ని డివిజన్ల లలో ప్రజల సమస్యలను పరిష్కరించి, పారిశుధ్యం మెరుగు పరచడం జరుగుతుందని తెలిపారు. మన నగరాన్ని మనం పరిశుభ్రం ఉంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ను ప్రజలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ డిఎంఏ షాహిద్ మసూద్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పోరేటర్లు భారీ అపర్ణ జితేందర్, సాదవేణి లావణ్య, పారిశుధ్య ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఎం సి హెచ్ లో రోగులకు అందని మందులు, వైద్య పరీక్షలు



**జగిత్యాల జిల్లా క్రైమ్ మార్చ్ 6 జనంసాక్షి :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎంసిఎచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు గైనకాలజీ, పీడియాట్రిక్, ఆప్త ల్మాలజీ, తదితర వైద్య సేవల కొరకై జిల్లాలోని ఆయా మండలాల ప్రజలు వందల సంఖ్యలో ఆసుపత్రి కి నేరుగా వచ్చిన సంబంధిత అధికారులు రాసే పరీక్షలు, మందు బిల్లలు అందక పోవడంతో రోగులు వేరే చోట నుండి తీసుకోవడం ఇబ్బందికరంగా మారింది. సంబంధిత ఫార్మసీ విభాగం వారు ల్యాబ్ టెక్నీషియన్ బృందం వచ్చిన రోగులకు సిబ్బంది లేకపోవడంతో పరీక్షలు చేయటం లేదని, డాక్టర్ గారు రాసిన ప్రిస్క్రిప్షన్లో మీ మందులు లేవని బయట తీసుకోవాలని ఉచిత సలహాలు చేయడం ఏంటని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్యులు ఉన్న మందులు లేకపోవడం లాబ్ సిబ్బంది లేకపోవడం తో జిల్లాలోని ఆయా మండలాలు, రాయికల్ మండలం లోని పలు గ్రామాల వ్యక్తులు నేరుగా విస్మయానికి లోనవుతున్నారు. పేద ప్రజలకు అండగా ఉండవలసిన ఆసుపత్రి నందు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అట్టి సేవలను రోగులకు అందని ద్రాక్షగా మారింది. సుదూర ప్రాంతాల నుండి రోగులు వ్యయ ప్రయాసల కూర్చుని ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకంతో బస్సులు ఆటోల ద్వారా నేరుగా ఆసుపత్రికి వచ్చిన ఫలితం లేకపోవడంతో ఎవరికి తమాస్ గోడును వెల్లవించు కోవాలని తెలియక వెనుతిరుగుతున్న వైనం ఇది. ఆస్పత్రి మెడికల్ ఉన్నత అధికారి , డి సి హెచ్ ఎస్ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని జిల్లా ప్రజలు ముక్తకంఠంతో వైద్య బృందాన్ని ఓ ప్రకటనలో కోరారు.



## ఐఎంఎ & ఎఓఐ కరీంనగర్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ లో ఉచిత ఇఎన్టీ ఆరోగ్య శిబిరం

### ముఖ్య అతిథిగా ప్రతిమ మెడికల్ కాలేజ్ ఇఎన్టీ విభాగాధిపతి డా. రమణాచారి

### ఐఎంఎ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు డా.ఆకుల శైలజ




**కరీంనగర్ బ్యూరో, మార్చి 06 (జనంసాక్షి) :**
ఐఎంఎ కరీంనగర్, ఎఓఐ కరీంనగర్ సంయుక్తంగా సుభాష్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ లో ఉచిత ఇఎన్టీ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రతిమ మెడికల్ కాలేజ్ ఇఎన్టీ విభాగాధిపతి డా. రమణాచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిబిరం ఎఓఐ అధ్యక్షుడు డా. సాయి ప్రసాద్ రావు, కార్యదర్శి డా. రవికాంత్ ఆధ్వర్యంలో, ఐఎంఎ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు డా.ఆకుల శైలజ, కార్యదర్శి డా. ఎన్. మహేష్ బాబు సహకారంతో నిర్వహించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిమ మెడికల్ కాలేజ్ ఇఎన్టీ విభాగాధిపతి డా. రమణాచారి మాట్లాడుతూ... ఈ శిబిరంలో విద్యార్థులకు ఉచిత ఇఎన్టి పరీక్షలు, ఉచిత వినికిడి పరీక్షలు, ఉచిత మందులు అందజేశామని, ఆడియోలజిస్టులు రాము, సందీప్ ఉచితంగా హియరింగ్ టెస్టులు నిర్వహించారని, ఈ ఆరోగ్య శిబిరం ద్వారా 300 మందికి పైగా విద్యార్థులు వినియోగించు కున్నారని తెలిపారు. అలాగే విద్యార్థులు సెల్ ఫోన్లు, ఇయర్ ఫోన్లను అధికంగా ఉపయోగించకూడదని సూచించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డా. ఏ. శైలజ మాట్లాడుతూ... విద్యార్థులు చెవి, ముక్కు, గొంతులో పెన్సిళ్లు, రబ్బర్లు వంటి వస్తువులు పెట్టకూడదని తెలిపారు. కార్యదర్శి డా. ఎన్. మహేష్ బాబు ముక్కు గీయడం చేయకూడదని అవగాహన కల్పించారు. డా. రవికాంత్ వినికిడి లోపం ప్రాముఖ్యత గురించి వివరించారు. డా. సాయి ప్రసాద్ రావు విద్యార్థులు కూల్ డ్రింక్స్ అధికంగా తీసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా డా. నీలిమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్కి ఐఎంఏ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్ కుమార్, డా. రామచంద్ర, డా. వంశీ కృష్ణ, డా. మనోజ్, డా. జాదవ్ రాజ్‌కుమార్, డా. ప్రశాంత్, డా. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమష్టిగా అందరం సక్సెస్ చేద్దాం

◆కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం.. ◆రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

◆ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను రాజకీయాలకు ఆతీతంగా విజయవంతం చేయాలి.. ◆ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..

◆సన్నాక సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆయా జిల్లాల కలెక్టర్లు, సిపి, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు..

**కరీంనగర్ బ్యూరో, మార్చి 06 (జనంసాక్షి) :**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో 99 రోజులపాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగము, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అందరం కలిసి విజయవంతం చేద్దామని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో తీసుకెళ్లి అగ్ర భాగాన నిలుపుతామని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని మరోవైపు అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని తెలిపారు. రెండున్నర సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పెద్దపెల్లి ఎంపీ ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు సిపి, ఎస్పీలు, అడిషనల్ కలెక్టర్లు, అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి కి సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 99 రోజులపాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాలు పట్టణాల్లో ప్రధాన సమస్యలన పరిష్కారం, రెండున్నర సంవత్సరాల ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశంలోనే మహత్తరమైన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే తెలంగాణ మోడల్ అభివృద్ధిలో నిలుస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు బడ్జెట్ కేటాయించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని పేర్కొన్నారు. అత్యధికంగా పంట పండించడంలోనూ అత్యధికంగా ధాన్యాన్ని సేకరించడం లో తెలంగాణ ప్రభుత్వానికి సాటి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇరిగేషన్ తోపాటు విద్యుత్ రంగంలోనూ మంచి ఫలితాలు ప్రభుత్వం సాధిస్తుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందుండి 99 రోజుల పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్లు ముందుండి నడిపించాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సన్నాహక సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు సమష్టిగా సఫలీకృతంగా ఈ కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా ఉంటూ 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి చేద్దామన్నారు. తద్వారా కరీంనగర్ జిల్లాను అగ్ర భాగాన నిలుపుదామని పేర్కొన్నారు.

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను**
**రాజకీయాలకతీతంగా విజయవంతం చేయాలి**
**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాజకీయాల కతీతంగా అందరూ కలిసి విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు యంత్రాంగం ముందుండి విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడ కూడా ఎటువంటి గ్యాప్స్ లేకుండా ఈ ప్రణాళిక ను సమర్థవంతంగా నిర్వహించేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, రోడ్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో శిథిలావస్థలో ఉన్న టీవీలు కంప్యూటర్లు ఇతర వస్తువులను ఈ వేస్ట్ విధానం ద్వారా సేకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఒక బృహత్తరమైన ఆశయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని ప్రజలందరూ పెద్ద బాధ్యతగా తీసుకొని సక్సెస్ చేయాలని పేర్కొన్నారు. ఇందులో వార్డు మెంబరు నుంచి సర్పంచులు, కౌన్సిలర్లు,, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. రహదారి భద్రత కింద ప్రత్యేకంగా ఇందులో భాగంగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సురక్షితంగా చేరుకోండి అనే నినాదంతో ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు హోంశాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణల లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మహత్తరమైన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగి నప్పుడు సత్వరమే స్పందించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రహ వీర్ పేరిట తగిన ప్రోత్సాహం అందిస్తుం దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సన్నాక సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆయా జిల్లాల కలెక్టర్లు, సిపి, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయం

**ఆపరేషన్ థియోటర్‌లో రెటీనా మార్యులర్ పరికరాలను, ఆపరేషన్ థియోటర్ ప్రారంభిస్తున్న మార్గదర్శి ఎండి సిహెచ్ శైలజ..**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 06 (జనంసాక్షి) :**

కరీంనగర్ లో లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్న రేకుర్తిలోని మాడేకర్ చారిటేబుల్ కంటి ఆస్పత్రి గత 30 సంవత్సరాలుగా ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని మార్గదర్శి చిట్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ అన్నారు. శనివారం రోజు కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రేటినా మార్యులర్, ఆపరేషన్ థియోటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కంటి ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు 8 లక్షల మంది పేద ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేస్తు ఆసుపత్రిని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ ట్రస్టీలను అభినందించారు. ఈ ఆసుపత్రిని సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిగా మార్చితే ఎంతో మంది పేదలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. నిర్వహిస్తు ఉత్తర తెలంగాణలోనే అత్యున్నత కంటి వైద్య సేవలు పేదలకు అందిస్తున్న ఆసుపత్రి నిర్వహకులను ఆమె అభినందించారు. ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ రెటినా మాడ్యూలర్ ఆపరేషన్ థియోటర్ ఏర్పాటు చేసినట్లు ఆయన పెర్కోన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ చిదుర సురేష్ , కార్యదర్శి ప్రకాష్ హోల, కోశాధికారి బొమ్మ పవన్‌కుమార్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ టి. మురళీధర్ రావు, ఇంజనీర్ కొల అన్నారెడ్డితోపాటు ముక్క శరత్‌కృష్ణ, మ్యాడం శివకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# మహిళా సంఘాల భవనాలకు భూమిపూజ

**మల్లాపూర్ మార్చి6 (జనంసాక్షి)**

మండల కేంద్రం లో ఈజీఎస్ నిధులతో నిర్మించే ఐదు మహిళా సంఘాల భవనాలకు గురువారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ భూమిపూజ చేశారు. రూ.సుమారు 50 లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ముఖ్యమన్నారు. మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.ఓ శ్రీకాంత్,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు తేజ శ్రీ,ఏ.పీ. ఎం విమోచన, సీ.సీ పుష్పలత, సి.ఏ వసంత,ప్రవళిక, జయ, కృష్ణవేణి,వసంత, రోజా,వార్డు సభ్యులు కొంపెల్లి రాకేష్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

